# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 5, జూన్, 2023 — 16 పేజీలు











## పటిష్ఠంగా పోలీసు వ్యవస్థ



## అంటితో పెనవేసుకున్న సాంబశివుడి గుట్టు వీడేనా

అవినీతి వికాసానికి దత్తపుత్రుడు ఒకరు, వక్రమార్గాన అక్రమార్జనకు అలవాటు పడే అక్రమ పట్టాల సృష్టికర్త ఇంకొకరు

నాసిరెడ్డి అక్రమాలకు అడ్డుకట్ట పడేదెప్పుడు

16లో..












## ఖమ్మంలో వైద్య విద్యార్థిని ఆత్మహత్య



2లో..

ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఘాతుకం













# కళాకారులను ఆదుకుంటాం



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త

కళాకారులను అన్నివిధాలుగా ఆదుకుంటామని, వారికి ఏ సమస్య వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని పంజాల పంక్షన్‌హాలులో సారిపల్లి కోండల్‌రావు ఫౌండేషన్ సౌజన్యంతో కళాకారులను సన్మానించి నగదు పురస్కారాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. త్వరలో కళాకారులకు కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం, జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భవనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగ శ్రీనివాస్ మాట్లాడుతూ.. 2018నుండి రమణచారి సూచన మేరకు సారిపల్లి కోండల్‌రావు ఏర్పాటు చేసిన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో నెలకు లక్ష రూపాయల చొప్పున కళాకారులకు నగదు రూపంలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఐదు సంవత్సరాల నుండి ప్రతి నెల పది గ్రూపులకు సంబందించిన బుర్రకథ, చిరుతల రామాయణం, మహిళ బోనాల కోలాటం, చిరుతల భజన, బుడి బుడగకల తదితర కళాకారులను సన్మానించి నగదును పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం కళాకారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, గంగుల శ్రీనివాస్, నాగేంద్రచారి, వార్డు కౌన్సిలర్లు ఎడ్ల వేణు, హరిసింగ్‌నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో వైద్య విద్యార్థిని ఆత్మహత్య

ప్రభాతవార్త, మహబూబాబాద్:

వైద్య విద్యార్థిని ఆత్మహత్య ఘటన ఖమ్మంలో కలకలం సృష్టించింది. ఖమ్మంలోని మమతా మెడికల్ కాలేజీలో మెడిసిన్ చదువుతున్న సముద్రాల మానస(22) అనే విద్యార్థిని ఆదివారం రాత్రి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకొని బలవన్మరణం చెందింది. ఉమ్మడి వరంగల్ జిల్లా మహబూబాబాద్‌కు చెందిన మానస స్థానిక మమత మెడికల్ కళాశాలలో బీడీఎస్(మూడో సంవత్సరం) విద్యనభ్యసిస్తోంది. కాగా కళాశాల ఎదురుగా ఉన్న హాస్టల్ భవనంలోని నాలుగో అంతస్తులో ఈ ఘాతుకానికి పాల్పడింది. అయితే మానస ఆత్మహత్యకు దారితీసిన కారణాలు మాత్రం తెలియడం లేదు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అండర్‌బ్రిడ్జిని వేరోకచోటకు మార్చాలి



కురవి, జూన్4, ప్రభాతవార్త

మండలంలోని గుండ్రాతిమడుగు గ్రామంలో ఎల్‌సి 85గేటు వద్ద అండర్‌బ్రిడ్జి నిర్మాణం చేపడితే 100కుటుంబాల ఇండ్లు కోల్పోవడం జరుగుతుందని బ్రిడ్జిని వేరోకచోటకు మార్చడానికి అనువైన ప్రదేశం ఉందని దానికొరకు సర్వే చేయించి మార్పించాలని మహబూబాబాద్ ఎంపి మాలోతు కవితను బాధితులు ఆదివారం కోరారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. వెంటనే ఎంపి సంబందిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్, గుండ్రాతిమడుగు బిఆర్‌ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు గార్లపాటి భరద్వాజ్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ విజయవంతం

**- పాల్గొన్న విప్ రేగా, ఎమ్మెల్యే వనమా, కలెక్టర్, ఎస్పీలు**

**- 350 వాహనాలతో ర్యాలీ**



కొత్తగూడెం క్రైం, జూన్ 4 – ప్రభాతవార్త:

జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ విజయవంతం అయింది. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ భారీ ర్యాలీకి కలెక్టర్ అనుదీప్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, ప్రముఖులు పాల్గొన్నారు. లక్ష్మీదేవిపల్లి సెంట్రల్ పార్కు నుంచి మొదలైన ర్యాలీ పాల్వంచ పట్టణంలో ప్రవేశించి మరలా జిల్లా కలెక్టర్ కార్యాలయం మీదుగా ఇల్లెందు క్రాస్‌రోడ్, లక్ష్మీదేవిపల్లి, గణేష్ టెంపుల్, రైల్వే స్టేషన్, పోస్టాఫీస్ సెంటర్ మీదుగా సింగరేని హెడ్డాఫీస్, విద్యానగర్ కాలనీ నుంచి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ వద్ద ముగిసింది. పోలీసు వాహనాలతో జరిగిన ఈ భారీ ర్యాలీకి కొత్తగూడెం, పాల్వంచ పట్టణ ప్రరజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. సుమారు 350 వాహనాలతో ఈ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ... జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్‌శాఖ సమర్ధవంతంగా కృషి చేస్తుందని, ఇప్పటి వరకు జిల్లాలో జరిగిన అన్ని కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు ప్రణాళికలతో ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం బాధ్యతగా ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ రానయలీలో పాలొనగనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అవతరణ దశాబ్ది ఉత్సవాలను జిల్లా యంత్రాంగం ఇంత ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్‌లు మాట్లాడుతూ... జిల్లా సరిహద్దులు దేశంలోనే అత్యంత మావోయిస్టు ప్రభావిత రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంతో ఉన్నప్పటికీ జిల్లా పోలీసులు ప్రతీ క్షణం అప్రమత్తతో విధులు నిర్వర్తించడం వల్ల మావోయిస్టులు మన జిల్లాలోకి, మన రాష్ట్రంలోకి రావడానికి సాహసం చేయట్లేదన్నారు. గత దశాబ్ద కాలంలో మన జిల్లా పోలీసులు సుమారు 767 మంది మావోయిస్టులను అరెస్టు చేయడం జరిగిందని, అదే విధంగా 203 మంది మావోయిస్టు సానుభూతిపరులు పోలీసు వారి కృషి ఫలితంగా జన జీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. మన జిల్లా పోలీసులు మారుమూల గ్రామాలు అయిన మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సుమారు 75 మెడికల్ క్యాంపులు నిర్వహించి 60 మంది మారుమూల గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించి సుమారు 75 లక్షల విలువైన మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. వారిలో మనో ధైర్యాన్ని నింపి, ప్రజల్లో మన్ననలు పొందుతున్నామని, కొన్ని చోట్ల జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల్లో రోడ్లు వేయించడం జరిగిందని, మారుమూల గిరిజన గ్రామాల్లో శుద్ధమైన మంచినీటి కోసం 2400 వాటర్ ఫిల్టర్లు, పిల్లల చదువుల కోసం 2500 సోలార్ స్టడీ లైట్స్, క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు, 128 టీవీలు, డిష్‌లు, 6500 దోమల తెరలు, 650 బ్లాంకెట్స్, బోర్లు, వారికి కావాల్సిన అన్ని రకాల నిత్యావసర సదుపాయాలు, గ్రామాల్లో పై అధికారుల ఉత్తర్వుల మేరకు యువతకు అన్ని రంగాల్లో ఉద్యోగ, ఉపాధి కల్పనకు సరైన అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించామన్నారు. పోలీసులు అనునిత్యం ప్రజల కోసం అవిశ్రాంతిగా శ్రమిస్తూ నేరాలను అరికడుతూ వారికి రక్షణ కల్పిస్తున్నామని, మన సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల సౌలభ్యం కోసం ప్రజలకు ప్రభుత్వం చేరువలో ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో ఉన్న 10 జిల్లాలను 33 జిల్లాలుగా విభజించడం జరిగిందని, అదే విధంగా నాలుగు నూతన పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉన్నప్పుడు పాలేరు నుంచి పేరూరు వరకు సుమారు 300 కిలో మీటర్లు దూరం ఉండేదని, దీనివల్ల ఈ ప్రాంతం ప్రజలు జిల్లా కేంద్రం ఖమ్మంకు వెళ్లాలంటే ఒక రోజంతా వెళ్లడానికి పట్టేదని, కొతనత జిల్లాలు చేయడం వల్ల ప్రజలకు దూరాభారం తగ్గి పోలీసు, ఇతర శాఖల సేవలు ప్రజలకు మరింత చేరువ అయ్యాయన్నారు. అదే విధంగా పోలీసు సిబ్బంది పనితీరుపూఐ పర్యవేక్షణ మెరుగుప డిందని, ఫ్రెండ్లీ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసిం గ్ విధానం ద్వారా మన జిల్లా పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ సేవలను అందిస్తున్నామన్నారు. అత్యవసరమైన సమయా ల్లో డయల్ 100 ఎంతో ఉపయో గపడు తుందని చెప్పారు. షీటీమ్స్ అర్ధరాత్రి కూడా మహిళలు నిర్భయంగా బయట సంచరిం చగలిగి నప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు అని గాంధీజి చెప్పిన మాటలను సీఎం కేసీఆర్ పలు సందర్భాల్లో ప్రస్తావించేవారని అన్నారు. మహిళలు స్వేచ్ఛగా, నిర్భయంగా పోలీస్ స్టేషన్లకు వచ్చి ఫిర్యాదు చేసేందుకు జిల్లాలో ప్రతీ పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బందితో కూడిన హెల్త్ డెస్క్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. సైబర్ నేరాలను అదుపు చేయగలిగామని చెప్పారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో జిల్లా జడ్జి వసంత్ పాటిల్, జిల్లా ఫారెస్టు అధికారి రంజిత్ నాయక్, అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా భరోసా సెంటర్

**-పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్**



ఖమ్మం కార్పోరేషన్ ప్రభాతవార్త:

న్యాయం కోసం వచ్చిన బాధిత మహిళలకు అండగా నిలిచి, వారిలో మనో ధైర్యాన్ని నింపడానికి భరోసా సెంటర్ సాయపడుతోందని పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు 2023 సందర్భంగా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలో నడుస్తున్న భరోసా సెంటర్, షీటీం వారు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హింసకు గురైన బాలికలు, మహిళలకు రక్షణ కల్పించేందుకు షీ టీం, భరోసా పనిచేస్తున్నాయని, వీటి ద్వారా మహిళలకు సత్వర న్యాయం జరుగుతుందని, ఆపదలో ఉన్నారని సమాచారం అందగానే వెంటనే స్పందించి అందుబాటులో ఉంటూ వారికి రక్షణ కల్పిస్తారని చెప్పారు. భరోసా సెంటర్ నుండి ముగ్గురు బాధిత బాలికలు, మహిళకు భరోసా సహాయ నిధి నుండి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అవినాష్‌కుమార్, ఏసిపి ఎస్‌బి ప్రసన్న కుమార్, ట్రాఫిక్ సీఐ అంజలి, ట్రాఫిక్ సిఐ నవీన్, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ పరిధిలోని అంగన్వాడీలు, డిఆర్‌డిఓ పరిధిలోని ఐకేపిలు, మహిళ ప్రాంగణం నుండి ట్రైనింగ్‌లో ఉన్న బాలికలు, సఖి సిబ్బంది, షీ టీం, ఏహెచ్‌టియు, సైబర్ క్రైమ్, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాలు ఢీ-ఒకరు మృతి

**గూడూరు (కొత్తగూడ), జూన్ 4, ప్రభాతవార్త**

రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలైన సంఘటన కొత్తగూడ మండలంలో ఆదివారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కొత్తగూడ-ఇల్లందు రోడ్డుపై కిష్టాపురం క్రాస్‌రోడ్డు సమీపంలోని మూలమలుపు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడిన కొత్తగూడ మండలం దుర్గారం గ్రామానికి చెందిన సిద్దబోయిన వీరస్వామి (40) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ది ్వచక్రవాహనంపై ఉన్న గంగారం మండలం తిరుమలగండి గ్రామానికి చెందిన తోలెం రమేష్‌కు గాయాలయ్యాయి. కాగా మృతుడు వీరస్వామి భార్య మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు.



## వడదెబ్బతో బాలుడు మృతి

**పాలకుర్తి, జూన్ 4 ప్రభాతవార్త :**



మండలకేంద్రానికి చెందిన గాదెపాక విక్రమ్(8) వడదెబ్బతో మృతిచెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండలకేంద్రానికి చెందిన శోభన్‌బాబు-రేణుక దంపతుల కుమారుడు విక్రమ్ వడెదెబ్బకు గురై తీవ్ర అస్వస్థతకు గురికావడంతో పాలకుర్తిలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేసి ఎంజీఎంకు తరలించడంతో చికిత్స పొందుతూ విక్రమ్ మృతిచెందినట్లు వారు తెలిపారు.

## నీటి బకెట్లో పడి పసిబాలుడు మృతి

**పాలకుర్తి, జూన్ 4 ప్రభాతవార్త :**



మండలకేంద్రంలోని అంగడి బజారులో బేడ బుడిగ జంగాల కాలనీకి చెందిన కడమంచి మల్లేశ్, రాములమ్మ దంపతులకు చెందిన కడమంచి దానియాలు 16నెలల బాలుడు అదుపుతప్పి ప్రమాదవశాత్తు నీటి బకెట్‌లో పడి మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేత



**దుగ్గొండి, జూన్ 4, ప్రభాతవార్త**

మండలంలోని చాపలబండగ్రామానికి చెందిన తోకల వెంకటరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని రెడ్డి సంఘం పరామర్శించి రూపాయలు ఐదువేలు ఆర్థిక సహాయం ఆదివారం మృతుడి కుమారుడు నిరంజన్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, ఏడెల్లి అశోక్‌రెడ్డి, తోకల వీరారెడ్డి, చల్లా సంజీవరెడ్డి, ఎడ్ల సుదర్శన్‌రెడ్డి, తోకల జైపాల్‌రెడ్డి, తోకల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఆలయం వద్ద భక్తుడు మృతి

**మల్యాల,ప్రభాతవార్త :**

కొండగట్టు అంజన్న ఆలయం అవుట్ పోస్టు సమీపంలో చెప్పులు విడుచు స్థలం వద్ద కమలాపూర్ మండల కేంద్రంకు చెందిన అజ కిష్టయ్య(70) అనే భక్తుడు కుప్పకూలి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.వెంటనే అతని బంధువులు అంబులెన్స్‌కు సమాచారం అందించగా అప్పటికే అతను మృతి చెందినట్లు నిర్ధారించారు.సదరు భక్తుడు స్నానమాచరించి గుడిలోకి వెళ్లేందుకు నడుచుకుంటూ వస్తున్న క్రమంలో కుప్పకూలిపోయినట్లు ఈ మేరకు మల్యాల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి జంగా కొమురయ్య ఇటీవల పిడుగు పడి మృతి చెందాడు. ఆదివారం గొర్రెల కాపరి జంగా కొమురయ్య కుటుంబ సభ్యులను సమాజ్వాద్ పార్టీ రాష్ట్ర కోశాధికారి మేకల కృష్ణ యాదవ్ పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి ఆదేశాల మేరకు మృతుని కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షుడు మారం తిరుపతియాదవ్,జూలపల్లి మండల అధ్యక్షుడు వెంకటరమణ ఉన్నారు.

## గీతా కార్మికుల ఇన్సూరెన్స్ కోసం పేర్లు నమోదు చేసుకోవాలి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

టిసిఎస్‌టిఎఫ్‌టి గీత కార్మిక సొసైటీ సభ్యులు గీత బీమా ఇన్సూరెన్స్ కోసం పేర్లు నమోదు చేసుకోవాలని ఎక్సైజ్ మనిషా రాథోడ్ తెలిపారు.సొసైటీ సభ్యులు గీత బీమా ఇన్సూరెన్స్ కోసం పేర్లు నమోదు చేసుకోవాలని ఎక్సైజ్ ఎస్సై మనీషా రాథోడ్ తెలిపారు.సొసైటీ సభ్యులు పేరు తండ్రి పేరు పుట్టినరోజు ఆధార్ కార్డు నెంబర్, మొబైల్ నంబర్ ,ఐడీ కార్డు నెంబర్, కులము ఇంటి నంబరు, ఊరు పేరు,మండలం పేరు ,నామిని పూర్తి వివరాలు ఈ నెల 29 లోగా పెద్దపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

# నేరాలు-దారుణాలు



## బాధిత కుటుంబానికి పరామర్శ



**నెక్కొండ, జూన్ 4, ప్రభాతవార్త**

మండలంలోని అప్పల్‌రావుపేట గ్రామానికి చెందిన యాసం సోమయ్య అనారోగ్యంతో మృతిచెందగా మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డె రజిత- సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోటివేటర్‌లో పడి డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

**చెన్నారావుపేట, జూన్ 4, ప్రభాతవార్త**



ట్రాక్టర్ రోటివేటర్‌లో పడి డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని జోజిపేట, నారాయణతండా గ్రామానికి చెందిన బానోతు విష్ణు అనే వ్యక్తి ఎల్లాయిగూడెం గ్రామ శివారు మాధవనగర్ కాలనీలో రూపిక వెంకన్న అనేఇంటి వద్ద రోజువారి కూలీగా డ్రైవర్‌గా పనిచేస్తున్నాడన్నారు. ఇదే క్రమంలో శనివారం సాయంత్రం ట్రాక్టర్, రోటివేటర్‌తో భూములను దున్నే పనులు చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు డ్రైవర్ అందులోనే పడిపోయాడన్నారు. దీంతో రెండు కాల్లు విరిగి తీవ్రగాయలయ్యాయన్నారు. వెంటనే బాదితున్ని వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరళించారన్నారు. రెక్కాడితే కాని డొక్కాడని బాదితుని కుటుంబం ఆదుకునే వారు లేక వీదిన పడింది. మెరుగైన వైద్యం చేయించేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం ఆరోగ్యం ఇబ్బంది కరంగానే ఉందన్నారు. కాగా దాతలు ముందుకు వచ్చి బాదితునికి మెరుగైన చికిత్స అందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## రైల్వే శాఖ నిర్లక్ష్యంతోనే వందలాది మంది మృతి చెందారు

**నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త**



రైల్వే శాఖ నిర్లక్ష్యంతోనే వందలాది మంది మృతి చెందారు అని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీలో లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు.రైల్వే శాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి.ఒరిస్సా రైలు ప్రమాదంలో మృతి చెందిన ప్రతి కుటుంబానికి 25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని నర్సంపేట మున్సిపాలిటీలో లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ప్రగాభ సానుభూతి తెలియజేస్తున్నట్లు మృతి చెందిన వారి ఆత్మ శాంతించాలని వారికి శ్రద్ధాంజలి ఘటించారు.రైల్వే శాఖ మంత్రి ఏర్పాటు చేసిన అని చెప్పుకున్న భారత్ కావాచ్(ట్రైన్ డిఫెన్స్ సిస్టం) ఏమైందని,రైల్వే శాఖ నిర్లక్ష్యంతో జరిగిన ప్రమాదం వల్ల దాదాపు 300 మంది ప్రజలు గాయాలపాలు అయ్యారని ఈ నిరక్ష్యానికి బాధ్యత వహిస్తూ రైల్వే శాఖ మంత్రి రాజీనామా చేయాలని మృతుల కుటుంబాలకు 25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని ప్రమాదంలో తీవ్ర గాయాలైన వారికి 5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా స్వల్ప గాయాలైన వారికి 2 లక్షల రూపాయల చొప్పున వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణంలోని పురాణిపేట్ శ్రీ రాజరాజేశ్వర ఉన్నత పాఠశాలలో 1989-90లో 10వ తరగతి విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జగిత్యాలలోని హోటల్ వశిష్ట ఇన్‌లో ఆదివారం నిర్వహించారు.చిన్ననాటి మిత్రులందరు ఒకే వేదికపై కలవడంతో భావోద్వేగానికి గురయ్యారు.యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఆ నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు.విందు వినోదాల్లో మునిగి తేలారు.ఈ కార్యక్రమం విజయవంతం చేయడం కోసం పాఠశాలలో చదివిన స్థానిక విద్యార్థులైన ఎన్నాకుల శ్రీకాంత్, చిత్రబాను రత్నాకర్, గుడికందుల మహేష్,చౌడారపు రాంకిషన్‌గుప్త, టిఎల్ఎన్ చారి తమవంతు సహాయ సహకా



రాన్ని అందించగా వారిని తోటి మిత్రులు కొనియాడి అభినందించారు.

# కాటారం వార్త

## పాశిగడ్డ తండాలో వైభవంగా బొడ్రాయి వేడుకలు

చిట్యాల, జూన్ 4, ప్రభాతవార్త



మండలంలోని పాశిగడ్డ తండాలో బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకలను గ్రామస్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జడ్పీటీసీ గొర్రె సాగర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఉత్సవాల నిర్వాహణ కోసం రూ.10వేల నగదును విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లావుడ్య రజిత-హరి భూషణ్, బిఆర్ఎస్ నాయకులు రామ్‌చందర్, బండారి వైకుంఠం, కత్తి సతీష్, నిర్వాహణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కింద పడి బాలుడు మృతి..!

### -భూపాలపల్లి మండలం పంబాపూర్‌లో ఘటన

భూపాలపల్లి రూరల్, జూన్ 4, ప్రభాతవార్త



ట్రాక్టర్ కింద పడి బాలుడు మృతి చెందిన ఘటన భూపాలపల్లి మండలంలోని పంబాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే..పంబాపూర్ గ్రామానికి చెందిన ఎరుకల సంతోష్-రమ దంపతుల కుమారుడు నితిక్(9) చిన్నారి ఇంటి ముందర గల ట్రాక్టర్‌లో ఆడుకునేందుకు ఎక్కాడు. ఆడుకుంటున్న క్రమంలో ట్రాక్టర్ క్లచ్ తొక్కడంతో ఒక్కసారిగా ట్రాక్టర్ వెనక్కి కదలింది. దీంతో భయంతో ఆచిన్నారి కిందకు దూకడంతో అతనిపై నుంచి ట్రాక్టర్ టైర్ ఎక్కింది. దీంతో ఊపిరాడక తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు భూపాలపల్లి ఆసుపత్రికి తీసుకురాగా అప్పటికే పరిస్థితి విషమించి బాలుడు మృత్యువాత పడ్డాడు. ఈమేరకు మృతుడు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## నేడు ఊరూరా చెరువుల పండుగ

కాటారం, జూన్ 4, ప్రభాతవార్త

నేడు ఉదయం 10:30గంటలకు ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాల సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఇజీఎస్ సిబ్బంది, ఐకేపి సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, మండల స్థాయి అధికారులు అందరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో పాదయాత్ర ర్యాలీ

### -జెండా ఊపి ప్రారంభించి ఏసీపీ రామోజీ రమేష్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ బ్యాండ్, పోలీస్ సిబ్బందితో పాదయాత్ర ర్యాలీ నిర్వహించారు. నగరంలోని పాత బస్ స్టాండ్‌లో ట్రాఫిక్ ఏసీపీ రామోజీ రమేష్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. వైరా రోడ్డు మీదుగా పాత కలెక్టర్ నుండి అంబేద్కర్ సెంటర్‌కు చేరుకున్నారు. అనంతరం పోలీస్ విధుల గురించి వివరించారు.

## నిధులను విడుదల చేసి పెండింగ్ పనులను పూర్తి చేయాలి

### -ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్

కాటారం, జూన్ 4, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్ తరువాత పాఠశాలలో మౌళిక సదుపాయాల పేరుతో ప్రవేశ పెట్టిన మన ఊరు-మన బడి ఆచరణలో చూస్తే పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ అన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..ప్రభుత్వ రంగంలో ఉన్న విద్యాసంస్థలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమంలో తీసుకొని జిల్లాలో 30శాతం పాఠశాలల్లో ఇప్పటి వరకు పనులు ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్న విధంగా ఉందని అన్నారు. పనులు విషయంలో సంబంధిత అధికారులు కమీషన్‌ల మత్తులో మునిగి పనుల పర్యవేక్షణ లోపంతో నాణ్య ప్రమాణాలు లేకుండా పనులు చేస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. కొన్ని పాఠశాలల్లో అయితే పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత ఛైర్మన్, కాంట్రాక్టర్లుగా మారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే లోపాల పట్ల సరైన విచారణ జరిపి సంబంధిత వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నరేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో అద్భుత ఫలితాలు

### -మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా షీ టీమ్‌లు ఏర్పాటు

### -అత్యాధునిక వాహనాలు, మౌళిక సదుపాయాలు, సాంకేతికతతో పోలీసన వ్యవస్థ బలోపేతం

### -రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో భాగంగా అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం విజయవంతంగా అమలు చేస్తున్నామని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో భాగంగా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు ప్రజలకు అందిస్తున్న సేవలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, యువతకు అవగాహన కార్యక్రమం నగరంలోని ఐఎంఎ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీసు శాఖ పరిధిలో గతంలో ఉన్న పరిస్థితులకి, నేడు ఉన్న పరిస్థితులకి పొంతన లేదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అద్భుత విజయం సాధించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి శాంతిభద్రతల పరిరక్షణ మొదటి ప్రాధాన్యతగా గుర్తించిన ప్రభుత్వం పోలీసులకు వాహనాలు, మౌళిక సదుపాయాలు, ఆధునిక సాంకేతికతను అందిస్తూ బలోపేతం చేసిందని అన్నారు. మహిళలకు రక్షణ కోసం ప్రత్యేకంగా షీ టీంలను ఏర్పాటు చేశామని అన్నారు. పోలీసింగ్‌లో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రజలతో సత్సంబంధాలు కలిగి నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నేరాలు జరిగితే త్వరితగతిన నేరస్తును అరెస్ట్ చేస్తున్నామని అన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ అమలు చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ అద్భుతమైన సేవలు అందిస్తున్నారని, నిరంతరం వచ్చే సవాళ్లను ఎదుర్కొంటూ 24 గంటలు అప్రమత్తతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఏ మూలన చిన్న సంఘటన జరిగిన సీసీ కెమెరాల ద్వారా కనిపెట్టేటు పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ఒక చిన్న ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండ పకడ్బంది చర్యలను తీసుకుంటూ పోలీసుల ఆత్మగౌరవం పెరిగే విధంగా ప్రభుత్వం సహకారం అందించిందని అన్నారు. పటిష్ట శాంతిభద్రతల కారణంగా రాష్ట్రానికి కొత్త పెట్టుబడులతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగువుద్దాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఏసీపీ అవినాష్ కుమార్, ఏసీపీ ప్రసన్నకుమార్, సిఐ శ్రీధర్ పాల్గొన్నారు.

## టైల్స్ రంగం కార్మికులు ఐఎఫ్‌టియులో చేరిక

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలో పనిచేస్తున్న టైల్స్ కార్మికులు భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు) సంఘంలో ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య, నగర అధ్యక్షులు కంకణాల శ్రీనివాస్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం పట్టణంలో దాదాపు 500 మంది టైల్స్ రంగంలో పనిచేస్తున్నారని, వారందరూ ఆదివారం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్టియు సంఘంలో చేరారని, కార్మిక హక్కుల కోసం ఐఎఫ్ఒటియు నిజాయితీగా పనిచేస్తుందని వారు హామీ ఇచ్చారు. టైల్స్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి భద్రత కూడిన చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని వారు కోరారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఖమ్మం నగర టైల్స్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టియు అనుబంధం) అధ్యక్షులు ఎండి గౌస్ పాషా, ఉపాధ్యక్షులు హైమద్ పాషా, ఎస్.కె. యాకూబ్, ఎండి హలతవ్, ప్రధాన కార్యదర్శిగా యు.నాగరాజు, సహాయ కార్యదర్శిగా సతీష్, సలీం, జలీల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా షరీఫ్, కోశాధికారిగా అసీమ్ పాషా, మరో ఆరుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.

# ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజల్లో పోలీసులపై భరోసా పెరిగింది

**-రాష్ట్ర ప్రభుత్వ చిఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

*హన్మకొండ ప్రభాతవార్త*

ఫ్రెండ్లీ పోలీసింగ్తో ప్రజలకు పోలీసుల పట్ల నమ్మకం, భరోసా పెరిగిందని రాష్ట్ర ప్రభుత్వ చిఫ్ విప్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సురక్షా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సురక్షా దినోత్సవంలో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు ఏర్పాటు చేసిన భారీ వాహన ర్యాలీని రాష్ట్ర ప్రభుత్వ విప్ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి ర్యాలీని ప్రారంభించారు. పెట్రో కార్స్, బ్లూ కోల్ట్స్, అగ్నిమాపక వాహనాలు, షీ టీం, భరోసా, ఏహెచ్టియు, ట్రాఫిక్ విభాగాలకు చెందిన శకటాలతో నిర్వహించిన ఈ ర్యాలీలో పోలీసులు ఉత్సహంగా పాల్గొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము ప్రధాన ద్వారా నుండి ప్రారంభమైన ర్యాలీ వరంగల్, ధర్మారం, ఓటిసి, మామునూరు, హంటర్ రోడ్డు, కాజీపేట ప్రాంతాల మీదుగా ఈ వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుయిన అనంతరం అనాటి ఉద్యమ నేత, నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలను ఒకవైపు



సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూనే, అన్ని ప్రభుత్వ విభాగాల కోసం వ్యూహాత్మకమూన మార్పులు తీసుకువస్తున్న మార్పుల్లో భాగంగానే పోలీస్ శాఖలో కూడా అనేక మార్పులు తీసుకురావడం జరుగుతోందని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటయిన 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని పదవ వసంతంలోకి అడుగిడుతున్న వేళ నిర్వహిస్తున్న దశాబ్ధి ఉత్సవాల్లో బాగంగా ఆదివారం పోలీస్ శాఖ సురక్షా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాం. గత 9 సంవత్సరాల కాలంలో పోలీస్ సాధించిన అభివృద్ధిని నివేదించడం కోసం ఈ కార్యక్రమం ఒక వేదికయిందని, ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా తెలంగాణలో కస్టోడియల్ మఱనాలు అనేవి ఒక చరిత్రగా మారిందని, చట్టాలను కఠినంగా అమలు చూస్తూ, బాధితులు, సామాన్య ప్రజానీకానికి ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉంటామని అన్నారు. ఇందుకోసం రాష్ట్రంలో పీడీ యాక్టు అమలులోకి తీసుకురావడం జరిగిందని రాష్ట్రం ఏర్పాటు అనంతరం పోలీస్ శాఖకు మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని షీటీమ్స్ పెద్ద పీట వేసిందని సిపి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ మున్సిపల్ కమీషనర్ రిజ్వాన్‌బాషాషేక్, డిసిపిలు మురళీధర్, కరుణాకర్, అబ్దుల్బారీ, ట్రైనీ ఐపిఎస్ అంకిత్, ట్రైనీ ఐఏఎస్ శ్రద్ధాశుక్లా, రిజినల్ ఫైర్ ఆఫీసర్ పాపయ్య, హనుమకొండ ఫైర్ ఆఫీసర్ భగనవాన్‌రెడ్డి, అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్‌కుమార్‌తో పాటు ఏసీపీలు ఆర్ఐలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కృషి

*రాయపర్తి, జూన్ 4, ప్రభాతవార్త*

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మండలంలోని తిరుమలాయపల్లి గన్నారం గ్రామాలలో సురక్షా దినోత్సవ వేడుకల సందర్భంగా ఎస్సై బండారి రాజుతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని ప్రవేశపెట్టి ప్రజల మధ్య పోలీసులు స్నేహపూర్వమైన వాతావరణాన్ని కల్పించారని అన్నారు. మహిళలను వేధింపులకు గురిచేసే ఆకతాయిల భరతం పట్టేందుకు షీ టీమ్‌లను ఏర్పాటు చేయడంతో పాటు మహిళలకు పోలీసు ఉద్యోగ నియామకాలలో 33 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రజలకు పోలీసులు అనునిత్యం అందుబాటులో ఉండడంతో పాటు శాంతి



భద్రతలపై ప్రజలకు భరోసా కల్పించేందుకు సత్వర సహాయాన్ని అందించేందుకు డయల్ 100ను అమలులోకి తీపుకువచ్చిందని అన్నారు. నేరాల నియంత్రణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. పోలీస్ శాఖలో జరిగిన సంస్కరణలు, కరపత్రాల ద్వారా, సాధించిన ఘనతలు, విజయాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గజవెల్లి అనంత ప్రసాద్, కుక్కల భాస్కర్, పాక్స్ వైస్ చైర్మన్ చేళ్లోజు వెంకటచారి, మండల నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, గడ్డం భాస్కర్, పోలీస్ కానిస్టేబుల్స్ సంపత్, లక్ష్మణ్, బి మహేందర్, సుమన్, వి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో పోలీస్ సురక్షా దినోత్సవం

**- ర్యాలీలో పాల్గొన్న విప్, ఎమ్మెల్యే**

*పాల్వంచ క్రైం, జూన్ 4 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో పోలీస్ సురక్షా దినోత్సవ ర్యాలీకి పాల్వంచలో స్వాగతం పలికారు. ఆదివారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సురక్షా దినోత్సవ ర్యాలీని కొత్తగూడెం నరుంచి పాల్వంచకు చేరుకున్న సందర్భంగా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్‌ల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ ర్యాలీలో కలెక్టర్ అనుదీప్, జిల్లా ఎస్పీ వినీత్, విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యే వనమా



వెంకటేశ్వరరావులకు ఘన స్వాగతం పలికారు. ఘనంగా ర్యాలీ జరిగింది. విధి నిర్వహణలో 24 గంటలు పోలీసులు ప్రజలకు చేరువలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.




# భీమ్ మాల పరస్పర సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ చిఫ్ విప్

*హన్మకొండ ప్రభాతవార్త:*



మాల కులస్తుల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోంది. భీమ్ మాల పరస్పర సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ చిఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. స్థల సేకరణ సంఘ భవన నిర్మాణానికి కృసి చేసిన వెంకట మల్లు గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటూ ఈ సందర్భంగా వారికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ 1000 మంది సభ్యులు సంఘంలో భాగస్వామ్యం కాగానే తన వంతు సహాయం చేస్తానని అన్నారు. భీమ్ మాల సంఘం సంఘటితంగా ఉండాలి. సహకార సంఘాలను ప్రోత్సహించడంలో నేనెప్పుడు ముందుంటేనని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పొదుపు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకుని వారి అభివృద్ధికి దోహదపతున్నామని అన్నారు. ఆటో డ్రైవర్ల కోసం పొదుపు సహకార సంఘాన్ని ఏర్పాటు చేసి తన వేతనం నుంచి నెలకు లక్ష రూపాయలను ఆరు నెలల పాటు అందించారు. ఈ కార్యక్రమంలో రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నగుర్ల వెంకటేశ్వర్లు మరియు మాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షునిగా గబ్బేట బాబు

*రాయపర్తి, జూన్ 4, ప్రభాతవార్త*

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గబ్బేట బాబు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించడం జరిగింది. ఈ మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లేంగుల యాదగిరి, రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పోలీసుల సురక్షా దినోత్సవం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే**



నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా 3వ రోజు షెడ్యూల్లో భాగంగా పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సురక్షా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్య మంత్రి కేసీఆర్ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పోలీస్ వ్యవస్థలో సమూలంగా మార్పులు తీసుకువచ్చి ప్రజలకు శాంతి భద్రత కల్పించడం జరిగింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీసులతో ప్రజా సంబంధాలు ఏర్పడటం,ప్రజలు ఏదైన ఫిర్యాదు పెట్టుకొని పోలీస్ స్టేషన్‌కు పోతే వారికి ప్రత్యేక కుర్చి వేసి మంచి నీళ్లు ఇచ్చి మర్యాదగా మాట్లాడి దరఖాస్తు స్వీకరించి ఆ దరఖాస్తును పరిశీలన చేసి రసీదును కూడా ఇవ్వడం.తెలంగాణ ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా గత 9 సంవత్సరాలలో పోలీసుల పనితీరు గణనీయంగా పెరిగింది.అందులో కొన్నింటిని పరిశీలిద్దాం.అవి ఫ్రెండ్లి పోలీసింగ్, మహిళల భద్రత, డయల్ 100, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాదం, బలహీన వర్గాలకు భరోసా, వైట్ కాలర్ నేరగాళ్లపై ప్రత్యేక దృష్టి, సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, సిసి కెమెరాల నిఘా, ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రత, రైతన్నలకు భరోసా, సామాజిక బాధ్యత, యువతకు ఉచిత శిక్షణ మరియు జాబ్ మేళా, మాట ఘర్షణలకు లేని సమాజం, సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి.ఈ కార్యక్రమంలో ఏసిపి, ఆర్డీవో, సిఐ, ఎస్ఐ, ఎంపీపీ, ఎంపిడివో, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్, గ్రామ ప్రజలు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో..**

పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందిస్తారని నర్సంపేట ఏసిపి సంపత్‌రావు అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సురక్షా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు పోలీసు చట్టాలపై అవగాహన కల్పించారు. 9 సంవత్సరాల్లో పోలీసు శాఖల్లో జరిగినటువంటి సంస్కరణలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో సంపత్‌కుమార్, సిఐ సూర్యప్రసాద్, ఎస్ఐ నవీన్‌కుమార్, సర్పంచ్‌లు, రేపూరి నారాయణరెడ్డి, ఎంపిటిసి మామునూరి సుమన్, బొమ్మగాని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



దుగ్గొండి, జూన్ 4, ప్రభాతవార్త
బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని శివాజీనగర్ రేకంపల్లి గ్రామాల్లో ఆదివారం బడిబాట కార్యక్రమం దుగ్గొండి హైస్కూల్ ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి బయట ఉన్న బడి మానేసిన పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం ఉపకార వేతనం రవాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఎల్ఇడి టీవీల ద్వారా విద్యను భోదించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు దృటుగా పనిచేస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించే విధంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావుల దేవేందర్, లీలావతి, అఖిల, మహేష్, వీరభద్రయ్యలు పాల్గొన్నారు. మండలంలోని తిమ్మంపేట, నారాయణతండా గ్రామాల్లో ప్రభుత్వ హైస్కూల్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేవిధంగా చేయాలని ఎంపిటిసి మాలోతు చంద్రునాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేష్, కల్పన, సౌజన్య, శ్రీదేవి, వాణి, హేమద్, ప్రకాష్, ఐలయ్యలు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల మీద వున్న సోయి దళితుల సమగ్ర అభివృద్ధిపై లేకపాయే



నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలపై వున్న సోయి దళితుల సమగ్ర అభివృద్ధిపై లేకపాయేనని,జీవో నెంబర్ 1 తీసుకువచ్చి దళితుల భూమి కొనుగోలు పథకాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని వోట్ల కొతమంది దళిత కుటుంబాలకు భూ పంపిణీ చేసి భూములు లేవనే సాకుతో చేతులెత్తేసిందని,దళితుల సమగ్ర అభివృద్ధికి తీసుకువచ్చిన దళిత బంధు పథకాన్ని ,సంక్షేమ ఫలాలను రెండు సంవత్సరాలుగా నిలిపివేసి దళిత కుటుంబాలకు తీరని అన్యాయం చేస్తుందని,దళిత బంధు పథకాన్ని యుద్ధ ప్రతిపాదికన మొత్తం దళిత కుటుంబాలకు అందించేలా అమలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం నర్సంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో చుంచు రాజేందర్ మాట్లాడుతూ దళిత కుటుంబాలను అభివృద్ధి చేయకుండా,రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా,పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవడం బాధకరమన్నారు. రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య, మైసి దేవేందర్, మాల మహానాడు పట్టణ అధ్యక్షులు ఈశ్వర్, రవి, మల్లయ్య, విజయ్ పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చెన్నారావుపేట, జూన్ 4, ప్రభాతవార్త
మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో 2001-2002 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం జరిపారు. ఒకరినొకరు ఆప్యాయపంగా పలకరించుకొని పాఠశాలలో చదివిన రోజులను గుర్తు చేసుకున్నారు. అలాగే నాడు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, రుషి, సంపత్‌రావు, రాజగోపాల్, అలీ, ఎఫ్సోద్దీన్‌లను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజేందర్, రాజు, రమేష్, నవీన్, రాంచందర్, బాబు, శంకర్‌రావు, రాజేందర్, సుహాసిని, సుమలత, అనిత, రమ, శహబాష్, రమాదేవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.




## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు



చెన్నారావుపేట, జూన్ 4, ప్రభాతవార్త
ఎవరైనా వ్యక్తులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ మహేందర్ అన్నారు. రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని చెన్నారావుపేట, కోనాపురం, లింగగిరి గ్రామాల్లో ఆదివారం సురక్ష దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానాన్ని అమలు చేస్తుందన్నారు. దాని ద్వారా ప్రజలు నేరుగా పోలీసులను కలువచ్చాన్నారు. శాంతిభద్రతలను పర్యవేక్షించి ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీసుల లక్ష్యమన్నారు. ఇందుకు ప్రజలు కూడా పోలీస్ చట్టాలను గౌరవించాలన్నారు. సైబర్ నేరాలు వేదింపులు సాంఘీక దురాచారాలు, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. అలాగే వాహనదారులు తగిన గుర్తింపు పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కుండె మల్లయ్య, మాదారపు భాస్కర్, సుజాత, ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పలువురు పరామర్శ



చెన్నారావుపేట, జూన్ 4, ప్రభాతవార్త
మండల కేంద్రం చెన్నారావుపేటలో బాధిత కుటుంబాన్ని పలువురు నాయకులు శనివారం పరామర్శించారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పరకాల కొమురయ్య, కుమారుడు పరకాల రాజు శనివారం వడదెబ్బ తగిలి మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మదన్మోహన్‌రావు గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. వీరి వెంట ఆ పార్టీ నాయకులు వనపర్తి మల్లయ్య, హంస రామకృష్ణ, నూకల కృష్ణయాదవ్, మౌనిక్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సదయ్య, కూనమల్ల పృధ్విరాజ్ తదితరులు ఉన్నారు. అలాగే బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపిపి జక్క అశోక్, పరామర్శించారు. వీరితో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## సుగుణ రైస్ మిల్లులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త
నర్సంపేట పట్టణంలో సుగుణ రైస్ మిల్లులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది.పూర్తిగా దగ్ధమైన లక్ష 50 వేల నగదు, విలువైన పత్రాలు, ధాన్యం దగ్ధమైనవి.మిల్లు యజమాని కొటుకూరి సాంబయ్యని గౌరవ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఓదార్చినారు.పరామర్శలో పట్టణ పార్టీ అధ్యక్షులు, రైస్ అసోసియేషన్ బాధ్యులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## లక్ష్మీదేవిపేట మహిళా మత్స్య పారిశ్రామిక సంఘం కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా ఎంబటి మమత, ఉపాధ్యక్షురాలు గుండ్ల మహేశ్వరి, కార్యదర్శి మామిండ్ల మేఘన



**వెంకటాపూర్, జూన్ 4, ప్రభాతవార్త :**
వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో మహిళా మత్స్య పారిశ్రామిక సంఘం కమిటీ నియామకం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సాద శంకర్, ఉపాధ్యక్షులు గోండ సారంగం, సెక్రటరీ రెడ్డి సాంబయ్యల ఆధ్వర్యంలో జరిగింది. మహిళా సొసైటీ అధ్యక్షురాలిగా ఎంబటి మమత, ఉపాధ్యక్షురాలిగా గుండ్ల మహేశ్వరి, కార్యదర్శిగా మామిండ్ల మేఘన, డైరెక్టర్లుగా దయ్యాల సోమలక్ష్మి, పంజవేన స్వరూప, జోడు సూరక్క, జోడు సమ్మక్క, గుండ్ల సాధన, ఏదుల సాహితిలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ ఎంపిక కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సాద శంకర్, వైస్ చైర్మన్ గోండ సారంగపాణి, కార్యదర్శి రెడ్డి సాంబయ్యలతో పాటు డైరెక్టర్‌లు గాజవేన రమేష్, గొడుగు సదయ్య, రెడ్డి కిషన్, మహిళలు సుమారు 70 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సాద శంకర్ మాట్లాడుతూ ముదిరాజు మహిళలు చైతన్యవంతులు కావాలని తెలిపారు. ముదిరాజు మహిళలు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో ముందుకు పోవాలని ఆయన ఆకాంక్షించారు.

## రామప్పను సందర్శించిన కేంద్ర మంత్రి

### బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ ఆధ్వర్యంలో మత్రికి స్వాగం పలికిన బిజెపి నాయకులు



**వెంకటాపూర్, జూన్ 4, ప్రభాతవార్త :**
రామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపు తీసుకురావడంతో పాటు ఆలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ సహాయ మంత్రి బి.ఎల్ వర్మ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రామప్ప దేవాలయాన్ని సందర్శించగా బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్‌తో కలిసి బిజెపి శ్రేణులు బి.ఎల్ వర్మ రామప్పలో పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కేంద్ర మంత్రికి ఆలయ పూజారులు పూర్ణ కుంభ స్వాగతం పలికి రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గైడ్‌లు గోరంట్ల విజయ్ రామప్ప దేవాలయం శిల్ప సంపదను, ఆలయ ప్రాశస్త్యంను వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి, అల్లె శోభన్, వైదుగుల తిరుపతి రెడ్డి, పత్తి నాగేశ్వ రావు, సంజీవరెడ్డి, కారుపోతుల దేవెందర్, వీరస్వామి, గూడెపు సంతోష్, కన్నెబోయిన వీరెందర్, సురేశ్, గుంగుల రాజ్ కుమార్, బెల్లంకొండ వినోద్, తక్కళ్లపల్లి సుమన్ రావు, తంగళ్లపల్లి శ్రీధర్, అజ్మీర వంశీ, అజ్మీర నవీన్, బానోతు రాజు, అజ్మీర బాలాజి, ఫణీశ్వర్ రెడ్డి, మేకల రమేష్, పైడాకుల మల్లేశ్, గొల్లపల్లి రవి, కొత్త వీరస్వామి, ఒడెల రాజేందర్, బిక్షపతి, మందల చిన్న వెంకట రమణా రెడ్డి, బండి సమ్మయ్య, రవి, శరత్, కృపాన్వేష్, సోనా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో ఘనంగా పోలీసుల సురక్ష దివాస్

### ర్యాలీని నిర్వహించిన ఎస్పీ గౌస్ ఆలం





**ములుగు, జూన్ 4, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ములుగు పోలీసులు సురక్ష దివాస్ ర్యాలిని ఎస్పీ గౌస్ ఆలం నేతృత్వంలో ఆదివారం ఉదయం జరిగింది. ఈ ర్యాలీకి జలవనరుల కమిటీ చైర్మన్ వీరమల్ల ప్రకాశ్, జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్యలు హాజరయ్యారు. జిల్లా ఏర్పడిన నాటి నుండి నేటి వరకు పోలీసు శాఖ సాధించిన విజయాలను దృశ్య రూపంలో వీడియోను కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ర్యాలీ ప్రారంభం కాగా కలెక్టర్, ఎస్పీ ఇతర ప్రభుత్వ అధికారులు సిబ్బంది ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ములుగు పోలీసు స్టేషన్‌లో ప్రారంభమైన ర్యాలీ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ వరకు కొనసాగింది. ములుగు జిల్లా పోలీస్ శాఖ విధుల పట్ల ప్రజల అవగాహన కై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖలోని ఒక్కో వర్టికల్‌కి ఒక స్టాల్ ఏర్పాటు చేసి పోలీస్ విధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. మొత్తంగా 12 స్టాల్స్ నిర్వహించగా అందులో ఆయుధాల ప్రదర్శన అల్లరి మూకలను నుండి రక్షించుకునే రియల్ గేర్ పరిశోధనలో కీలకమైన క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్స్ ప్రాముఖ్యత, అత్యవసర సేవలందించే డయల్ 100 రాత్రి పగలు గస్తీ కాసే బ్లూ క్లోట్స్ షీ టీంలు మరియు యాంటి హుమన్ ట్రాఫికింగ్ యూనిట్ కమ్యూనికేషన్ విభాగం, మత్తు పదార్థాలు మరియు ఫోక్సో చట్టం ప్రాముఖ్యత, సైబర్ నేరాల పట్ల అవగాహన, డ్రోన్ కెమెరా ఉపయోగం, ఆయుధాల ప్రదర్శన, పోలీస్ విభాగంలో అత్యంత కీలకమైన డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్, రోడ్డు భద్రత అవగాహన, వరదల సమయంలో ప్రాణాలు తెగించి ప్రజలకు ఆవాసం, ఆహారం అందించిన పోలీసుల వీరత్వం వంటి అంశాలపై ప్రదర్శనలు నిర్వహించారు. భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ జాదవ్, అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, డిపిఓ వెంకయ్య, జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ అధికారి లక్ష్మీనారాయణ, జడ్పీ సీఈఓ ప్రసునా రాణి, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా, ఓఎస్డి అశోక్ కుమార్, ఏటూరునాగారం ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు ఎస్పీ సదానందం, డిసిఆర్‌బి డీఎస్పీ సుభాష్ బాబు, డీఎస్పీ రవీందర్, సిఐలు రంజిత్ కుమార్, శంకర్, శివ ప్రసాద్, సిఐ సిసిఎస్ రవీందర్, ఆర్.ఐ అడ్మిన్ వెంకటనారాయణ, ఆర్.ఐ ఆపరేషన్స్ కిరణ్, సిఐ కమ్యూనికేషన్ రోహిత్, ఎస్సైలు కరుణాకర్, తాజోద్దీన్, ఓంకార్ యాదవ్, పవన్ కుమార్, వెంకటేశ్వర్లు, తహీర్ బాబా, సురేశ్, హరీష్, అశోక్, మధులిక, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సర్కారుతోనే తెలంగాణ లో ప్రజాభివృద్ధి

### మోడీ పాలనకు ప్రపంచ దేశాలు కితాబు
### వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం
### ఈశాన్య రాష్ట్రాల మంత్రి బి.ఎల్ వర్మ



**ములుగు, జూన్ 4, ప్రభాతవార్త :**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తయిందని, ప్రధాన నరేంద్రమోడీ నేతృత్వంలో దేశ ప్రజలకు అందిన సుపరిపాలనను క్షేత్రస్థాయిలో వివరించాలని కేంద్ర సహకార ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి బి.ఎల్ వర్మ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని యునెస్కో గుర్తింపు పొందిన దేవాలయాన్ని ఆయన ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం మహాజన్ సంపర్క్ యోజన కార్యక్రమంలో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ములుగు లో నిర్వహించిన సీనియర్ నాయకుల సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ములుగు జిల్లాలోని జన సంఘ బిజెపి సీనియర్ కార్యకర్తలను శాలువాలతో సన్మానించారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనను ప్రజలకు క్షేత్ర స్థాయిలో వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. భారత దేశంలో నరేంద్ర మోడీ పాలను ప్రపంచ దేశాలు కితాబు ఇస్తున్నాయని ఆయన తెలిపారు. సీనియర్ నాయకులను సన్మానించడం తనకు దక్కిన గొప్ప వరమని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సమర్థవంతమైన నాయకత్వంలో దేశం నిరంతరం కొత్త రికార్డులను సృష్టిస్తు ప్రపంచానికి దారి చూపుతుందని అన్నారు. అణగారిన దోపిడికి గురవుతున్న ప్రజలను ప్రధాన స్రవంతితో అనుసంధానం చేయడమే కాకుండా వారికి సాధికారత కల్పించిందని సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం, ఆవిష్కరణలు, దృఢ సంకల్పం, అవినీతి మరియు ఉగ్రవాదం పై ఉక్కుపాదం మోపిందని ఆయన తెలిపారు. సబ్ కాసాత్, సబ్ కా వికాస్, సబ్ విశ్వాస్ తో దేశంలో మరోసారి నరేంద్రమోడీ ప్రభుత్వం ఏర్పాటు కానుందని స్పష్టం చేశారు. బిజెపి పదాధికారులు ఏదైనా కారణాలతో మనస్పార్థాలతో అలిగిన పూర్వ కార్యకర్తలు, నాయకులు ఇళ్లకు వెళ్లి వారిని తిరిగి పార్టీలోకి తీసుకురావాలని మంత్రి సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ములుగు నియోజకవర్గ గడ్డపై బిజెపి జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు కట్ట సుధాకర్ రెడ్డి, ములుగు జిల్లా ఇంచార్జీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి క్రిష్ణ, రాష్ట్ర రీచార్జ్ అండ్ పాలసీ ఇంచార్జీ భూక్య రాజు నాయక్, నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేశ్, అధికార ప్రతినిధి డి. వాసుదేవరెడ్డి, జిల్లా నాయకులు భూక్య జవహర్ లాల్, సీనియర్ నాయకులు మందల వెంకటరమణా రెడ్డి, కారుపోతుల యాదగిరి గౌడ్, అల్లె శోభన్, వైదుగుల తిరుపతి రెడ్డి, గంగుల రాజ్ కుమార్, బెల్లంకొండ వినోద్, కాసర్ల సురేశ్, సంతోష్, వీరేందర్ నాయకులు పాల్గొన్నారు.

# కంతనపల్లి సర్పంచ్ మృతి



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**
మండలంలోని కంతనపల్లి గ్రామ సర్పంచ్ చింత నర్సాక్క(71) ఆకస్మికంగా మృతిచెందారు. దీనితో వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. విషయం తెలుసుకున్నా కన్నాయిగూడెం జడ్పిటిసి నామకరం చందు గాంధీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి అప్సర్ పాషా, వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, ఏటూర్ ఎంపీటీసీ చిట్యాల శైలజ అరుణ్, సర్పంచ్ చింత నర్సక్క కుటుంబాన్ని పరామర్శించి, ఆమె అంత్యక్రియలో పాల్గొన్నారు.

# పకడ్బందీగా గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణ

## జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జిల్లాలో పకడ్బందీగా గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణకోసం ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్‌లతో కలిసి గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ జూన్ 11న ఆదివారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గ్రూప్ వన్ పరీక్షలుజిల్లాలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 3,410మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రభుత్వం నియమ నిబంధనలకు లోబడి పరీక్షా కేంద్రాలలో పకడ్బంది చర్యలు తీసుకుంటామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని అన్నారు. హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ తదితర సందేహాల కోసం కలెక్టరేట్‌లో గ్రూప్ వన్ హెల్ప్‌లైన్ నెంబర్ ఏర్పాటు చేశామని ఏమైనా అభ్యంతరాలు, ఇబ్బందులు ఉంటే ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఈ హెల్ప్‌డెస్క్ నెంబర్ 6303928711‌8కు కాల్ చేయవచ్చని ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణకోసం జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేకంగా నియమించడం జరిగిందని అందులో సెంటర్ల వారిగా వారు రూట్ ఆఫీసర్స్, పరీక్షల సంబంధిత సిబ్బంది, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల ఆధార్ చెక్ చేయడం సెంటర్లలో కావాలిన మౌళిక సదుపాయాల కల్పన చూసుకుంటారని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్నిచర్యలు తీసుకుంటారని ఆయన సూచించారు. పరీక్షల నిర్వహణకు రెండురోజుల ముందు పరీక్ష కేంద్రాలలో తనిఖీ చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలోకి ఎవరిని అనుమతించడం వద్దని సిబ్బంది సైతం నిబంధనల మేరకు వారి వద్ద ఉన్న వస్తువులను ప్రత్యేక గదిలో ఉంచాలని తెలిపారు. ప్రత్యేక కేంద్రాలలో తగు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



# కొత్తపల్లి సివిల్ ర్యాంకర్‌కు ఘన సన్మానం



భీమదేవరపల్లి ప్రభాతవార్త జూన్ 4: కొత్తపల్లి గ్రామానికి చెందిన సాయికిరణ్ సివిల్ ర్యాంక్ పొందినందుకు ఘనంగా సన్మానించారు. ముల్కనూర్ ప్రజా గ్రంధాలయంలో జెడ్పీటిసి వంగ రవి డా.సుధాకర్ పత్తిపాక సాయికిరణ్ సివిల్స్‌లో 460 ఆల్ ఇండియాలో ర్యాంక్ సాధించినందుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పీటిసి మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబానికి చెందిన పత్తిపాక లక్ష్మి కొమురవెల్లి దరపతుల కుమారుడైన సాయికిరణ్ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి సివిల్స్ లో ఆల్ ఇండియాలో ర్యాంకు సంపాదించి మారుమూల భీమదేవరపల్లి మండలం నండి సివిల్ ర్యాంక్ సాధించడం ఆనందగా ఉందని సాయికిరణ్ స్ఫూర్తిగా తీసుకొని ప్రజా గ్రంధాలచంలో పోటీ పరీక్షలకు సిద్ధయవుతున్న విద్యార్థులు కూడా ర్యాంక్ సాధించి మన మండలానికి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ఎంపీటీసీలు అప్పని పద్మ బిక్షపతి, బొల్లంపల్లి రమేష్, ల్యాబ్ వెంకన్న, ఎర్రబెల్లి గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్, రిటైర్డ్ టీచర్ గొల్లపల్లి లక్ష్మయ్య, డా.ఎదులాపురం తిరుపతి, పత్తిపాక వేణు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి హారతి కార్యక్రమంలో కుసుమ సతీష్ బాబు

## అత్తహాసంగా మొదలయిన గోదావరి హారతి ఉత్సవాలు

వరంగల్, ప్రభాతవార్త : గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జూన్ 3 నుండి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న గోదావరి హారతి యాత్ర శనివారం నిర్మల్ జిల్లా బాసర సమీపంలో కందకుర్తి గ్రామంలో గోదావరి హారతి వ్యవస్థాపక చైర్మన్ బిజెపి జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మధ్యప్రదేశ్ ఇంచార్జ్ పి.మురళీధర్ రావు నేతృత్వంలో ఈ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయని వరంగలన తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. ఆత్యంత ఉత్సాహంతో మొదలైన గోదావరి యాత్ర మొదటి రోజు శనివారం కందుకుర్తిని లో పరమపవిత్రమైన దివ్యక్షేత్రాన్ని దర్శించుకుని సాధువుంగవుల సమక్షంలో ఆ నదిమా తల్లికి భక్తిశ్రద్ధలతో హారతినిచ్చిన మురళీధరావు, ఆశీస్సులు తీసుకున్నానని తెలిపారు. జల వనరుల పరిరక్షణతో పాటు ప్రజలను సమాయత్తం చేయడం నీటిని పొదుపుగా వాడుకో వాల్సిన అవసరాన్ని ప్రజల్లోకి లోతుగా తీసుకువెళ్లడం మన రాష్ట్రంలో ఐదు జిల్లాల గుండా ప్రవహిస్తున్న గోదావరి జల వనరులను కలుషితం కాకుండా చేపట్టవలసిన చర్యలను వివరిస్తూ యాత్ర కొనసాగుతుందనీ అన్నారు. 6 రోజులపాటు సుమారు 800 కిలోమీటర్ల వరకు గోదావరి తీర ప్రాంతాలలోని 285 గ్రామాల గుండా యాత్ర చేపట్టం జరుగుతుందని, జగిత్యాల జిల్లాలో జూన్ 5 సోమవారం ఇబ్రహీంపట్నం మండలం కొండాపూర్ లో ప్రవేశించి ధర్మపురిలోని రాయపట్నం వద్ద ముగుస్తుందని, అనంతరం మంచిర్యాల జిల్లాలో ప్రవేశిస్తుందన్నారు. జూన్ 5న సాయంత్రం ధర్మపురి లోని గోదావరి నదిమ తల్లిని హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడంతో పూర్తి అవుతుందని ఈ యాత్రలో హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న జిల్లా నాయకులు వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి భాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునాథ్ రెడ్డి, ఒంటెల ప్రసాద్, చిలువేరు రాజేందర్, అపురూప రాజనీష్ తనేత, పుప్పాల రాహుల్ పాల్గొన్నారు.





# బొల్లికుంటలో రైతు దినోత్సవ వేడుకలు



మామునూర్ ప్రభాతవార్త జూన్ 4: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఖిలా వరంగల్ మండలం బొల్లికుంటలో రైతు వేదిక కమిటీ సమక్షంలో వ్యవసాయ అనుబంధ అధికారుల తో కలిసి రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక కార్పోరేటర్ గద్దె బాబు, 43వ డివిజన్ కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్ ముఖ్య అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వ్యవసాయం దండుగ అని చెప్పిన గత ప్రభుత్వాల తీరు కు బుద్ది చెప్పే విధంగా దేశంలో చాటి చెప్పే విధంగా వ్యవసాయ చేసే రైతుల జీవితాల్లో వెలుగులు నింపి అగ్రగామి గా రైతులను నిలబెట్టిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, రైతు భీమా, రైతుబంధు, ధరణీ తో దేశంలో ఇతర రాష్ట్రాల కు ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రము అని అన్నారు. అనంతరం యువ రైతును సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ సోల్లీ భూమాత, రామస్వామ గౌడ్, యువరాజు వ్యవసాయ అధికారి సత్య ప్రకాష్, కెవికె డాక్టర్ సౌమ్య సంబందిత ఉన్నత అధికారులు, రైతులు మహిళలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

భీమదేవరపల్లి ప్రభాతవార్త జూన్ 4: ముల్కనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు త్రి దశాబ్దాల తర్వాత కలిశారు. ఆదివారం ముల్కనూర్ ప్రీడమ్: ఫైండ్షన్ హాల్ లో 1988,1989 పదవ తరగతి స్నేహితులు 34 సంవత్సరాల తర్వాత వీరికి విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులతో కలిసి మధురమైన జ్ఞాపకాలను వీరికి విద్యాబుద్ధ నేర్పిన ఉపాధ్యాయు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులైన సుశీల సుదర్శన్ రెడ్డి, షేక్ మీరా, మాధవరెడ్డి శివప్రసాద్ మన్మోహన్ రెడ్డి, కరటే మాస్టర్ నరేష్, కాసగోని రవీందర్ మాధవరెడ్డి శివప్రసాద్ మన్మోహన్ రెడ్డి, కారాటే మాస్టర్ నరేష్, కాసగోని రవీందర్ తదితర విద్యార్థులు.



# ప్రజల్లో పోలీసులపై భరోసా కల్పించడమే లక్ష్యం

## వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి రంగనాథ్

## రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్

వరంగల్ క్రైం ప్రభాతవార్త జూన్ 4: ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలకు పోలీసులపై భరోసా పెరిగిదని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎవి రంగనాథ్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభస్కర్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సురక్షా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహింతచారు. ఈ సందర్భంగా వరంగలన కమిషనరట్ పోలీసులు ఏర్పాటు చేసిన భారీ వాహన ర్యాలీని రాష్ట్ర ప్రభుత్వ విప్ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్తో కల్సి ర్యాలీని ప్రారంభించారు. పెట్రోకార్స్, బ్లూకోల్ట్స్, అగ్నిమాపక వాహనాలు, షీటీం, భరోసా, ఏహెచ్టీయు, ట్రాఫిక్ విభాగాలకు చెందిన శకటాలతో నిర్వహిం చిన ఈ ర్యాలీలో పోలీసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము ప్రధాన ద్వారా నుండి ప్రారంభమైన ర్యాలీ వరంగల్, ధర్మారం, ఓసిటి, మామునూర్, హంటర్ రోడ్, కాజీపేట్ ప్రాంతాల మీదుగా ఈ వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటయిన అనంతరం దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ పోలీస్ సాధించిన అభివృద్ధిని నివేదించడం కోసం ఈ కార్యక్రమం ఒక వేదికయిందని అన్నారు. చట్టాలను





కఠినంగా అమలు చేస్తూ, బాధితులు, సామన్య ప్రజానీకానికి ఫ్రెండ్లీ పోలీస్ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా ఉంటున్నాయి. పోలీస్ శాఖకు మౌళిక సదుపాయలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, షీ టీమ్స్, భరోసా విభాగాలను ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వం మహిళ భద్రత కోసం పెద్ద పీట వేసిందని సిపి తెలియజేసారు. ఈ కార్యక్రమములో గ్రేటర్ మున్సిపల్ కమీషనర్ రాజ్వాన్ బాషాషేక్, డిసిపిలు మురళీధర్, కరుణాకర్ అన్నబిభాగల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఘనంగా సురక్షా దినోత్సవం

### అబ్బురపరిచిన పెట్రో కార్ బ్లూ కోల్ట్స్ వాహనాల ర్యాలీ ప్రదర్శన
### సమాజానికి పోలీసులు అందిస్తున్న సేవలు అభినందనీయం
### పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్, తూర్పు ఎమ్మెల్యే

ప్రభాతవార్త-పోచమ్మమైదాన్:


తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా ఆదివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన తెలంగాణ సురక్షా దినోత్సవం సందర్భంగా వరంగల్ కమిషనరేట్ నుండి వరంగల్ తూర్పులోని అజాం జాహీ మైదానం ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ ప్రాంగణంలో పెట్రో కార్,బ్లూ కోల్ట్స్ వాహనాల ప్రదర్శనతో పాటు భారీ ర్యాలీని నిర్వహించి,పోలీస్ కవాతు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్, కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, అడిషనల్ కలెక్టర్ అశ్విని, డీసీపీ బారీ, ఆర్డీవో మహేందర్ జీ, ఎనుమాముల మార్కెట్ చైర్పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి కుమారస్వామి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, ఎమార్వోలు రెడ్డి, ఫణిందర్, ఏసీపీలు, సీఐలు, పోలీస్ ఉన్నతాధికారులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ మాట్లాడుతూ మొట్టమొదటగా సురక్షా దినోత్సవం సందర్భంగా సమాజానికి పోలీసులు అందిస్తున్న సేవలనే ప్రజలు ముందించి ఎంతో వైభవంగా మేము చేయాల్సిన ఏర్పాట్లు కూడా అన్ని తానై ఒక చక్కటి డైరెక్షన్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించిన ఎమ్మెల్యే నరేందర్ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమాన్ని మా కంటే గొప్పగా ఎమ్మెల్యే నరేందర్ నిర్వహించాలరని దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా సురక్షా దినోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తున్నామని మేము నిర్వహించిన ర్యాలీ కంటే నరేందర్ చేసిన ఏర్పాట్లు ఇంకా బాగున్నాయని ఆయన ఎమ్మెల్యే నరేందర్ను అభినందలతో ముంచెత్తారు. తెలంగాణలో ఫ్రెండ్లి పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత చేరువగా ఉన్నామని ప్రజలతో, బాధితులతో ఫ్రెండ్లిగా ఉండి వారికి న్యాయం చేస్తున్నామని తెలిపారు.కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఈ సురక్షా దినోత్సవ వేడుక ప్రాంగణం ఒక హిస్టారిక్ గ్రౌండ్ అని అజంజాహి మిల్ మైదానంగా పిలువబడుతున్న ఈ స్థలాన్ని రానున్న రోజుల్లో కలెక్టరేట్గా నిర్మితమవబోతుంది.తెలంగాణలో ఇన్ని మంచి పోలీస్ వాహానాలు,టెక్నాలజీ పరంగా మనం ముందు ఉన్నామని ఈ నగరంలోని ప్రజలందరూ చాలా భద్రతగా ఉండగలుగుతున్నారు అంటే మన పోలీసుల వల్లనే అని రాత్రి పగలు అనే తేడా లేకుండా మహిళలు ప్రజలు భద్రతతో నిర్భయంగా ఉంటున్నారు అంటే పోలీసు వ్యవస్థ అంతా పటిష్టంగా ఉండటం వల్లనేనని కలెక్టర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఇంత గోప్పగా వరంగల్ తూర్పులో నిర్వహించడం చాలా సంతోషకరం.పోలీస్ అంటే ఇలా ఉండాలనే విధంగా అన్ని వర్గాల ప్రజల సమష్యల పరిష్కారానికి మార్గం చూపుతున్న సీపీ ఏవి రంగనాథ్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.తెలంగాణ ప్రభుత్వం పోలీసుల కోసం గొప్పగా పని చేస్తుందని సీపీ వరంగల్ కమిషనరేట్ పరిధిలో కొత్త ఒరవడి చూపించి సమస్యలకు పరాష్కరం చూపుతున్నారని అన్నారు.అత్యధిక గ్రీవెన్సు వరంగల్ కమిషనరేట్లో ఉన్నాయని అందరం కలిసి కట్టుగా పని చేస్తే తెలంగాణ బాగుంటుందని త్యాగాల పునాదుల మీద ఏర్పాటు అయిన తెలంగాణ దొంగల పాలు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాలని చేతులేత్తి మిమ్ముల్ని కోరుకుంటున్నా అని అన్నారు.





# అభిమానం దండల్లో కాదు గుండెల్లో ఉండాలి

### కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు
### వరంగల్ తూర్పులో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు
### మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ నేత కొండా మురలీధర్ రావు



వరంగల్ ప్రభాతవార్త జూన్ 4:

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అధికార పార్టీ బిఆరెస్ పై ప్రజలు కార్యకర్తలు నాయకులు అసహనంతో ఉన్నారని అందుకే కారగ్రెస్ పార్టీకి వలసలు మొదలు అయ్యాయని మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ కొండా మురలీధర్ రావు అన్నారు. వరంగలన తూర్పు నియోజకవర్గంలో 41,42 డివిజన్ నుండి బిఆర్ఎస్ పార్టీని వీడి కారగ్రెస్ పార్టీలికి వచ్చి సుమారు వందమంది కార్యకర్తలు, నాయకులను కండువా కప్పి సాధగారంగా అహ్వానించారు. ఈ సందర్భంగా కొండా మురలీధర్ రావు, 41,42 డివిజన్ లో నారాగోని మురేళి స్వప్న ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బండ్ల జమరాజ్, వైస్ ప్రెసిడెంట్ జండ్ల ప్రవీణ్, ఎండి నవాజ్ కార్యదర్శి. కొత్త పవన్, చాగంటి భాస్కర్, కిరణ్ శ్రవణ్ క్రాంతి అలాగే 18వ డివిజన్ లో అయిత అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో డివిజన్ బిజెపి యువ నాయకుడు మైదం తిరుపతి అతనితోపాటు అయిత క్రాంతి, అజయ్, అనిల్, రబ్బాని, గౌస్, ఇస్మాయిల్, అయిత అమర్, అయిత సామ్ సమ్, బిట్లు, కాశిక్, నాని, చంటి, యువరాజ్, చరణ్ వందమంది కాంగ్రెస్ గూటికి చేరారని తెలిపారు. ఇది ఆరంభం మాత్రమేనని ఇక పార్టీని వీడిన ప్రతి నాయకుడు కార్యకర్త తిరిగి వస్తారని ప్రతి ఒక్కరూ నాతో లేదా నా వాళ్ళతో టచ్ లోనే ఉన్నారని అన్నారు. అహంకారం అక్రమ కేసులు ఎంత ఎక్కువ అయితే అంతగా బిఆరెస్ ను వీడి కాంగ్రెస్ కు వస్తారని ఇది గుర్తుకు ఉంచుకొ వాలని హితువు పలికారు. ఇక ఎన్ని కల సమరం మొదలు అయినట్టేనని కారగ్రెస్ కార్యకర్తలు నాయకులు నాయకులు సిద్దాంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్గొండ రమేష్, మీసాల ప్రకాష్, మడిపెల్లి కృష్ణ, చిప్ప వేంకటేశ్వర్లు, మంతెన సునీత, యువకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం

ఎల్కతుర్తి, ప్రభాతవార్త జూన్ 4:

ఎల్కతుర్తి మండలంలోని గోపాల్పూర్ గ్రామంలో తెలంగాణ ఉద్యమంలో ఏప్రిల్ 19.2010లో గ్రామం నుంచి పది జిల్లాలకు సైకిల్ యాత్ర చేసిన వారిలో కర్రె ముండయ్య. సోనాబోయిన మొగిలి కాసరాజు కొమురయ్య ఏల్లూరి స్వామితో పాటు కొంతమంది తెలంగాణ ఉద్యమంలో సైకిల్ యాత్ర నిర్వహించినందుకు ఉద్యమకారులకు ఎంపీటీసీ యశోద రాయేశ్వరరావు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి నారు వారు చేసిన సేవలను గ్రామస్థులు యువకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తోపాటు గ్రామ సర్పంచ్ మాసిపెద్ది భాస్కర్ రావు, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డ్ సభ్యుల గ్రామస్తులు తది తరులు ఉన్నారు.



# వరంగల్ వార్త

# 3 వారాల పాటు ప్రజావాణి రద్దు

### వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్యా

ప్రభాతవార్త-పోచమ్మ మైదాన్:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా వివిధ శాఖాల అధికారులు ఉత్సవాల నిర్వహణ బాధ్యతలలో నిమగ్నం అయినందున ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమాన్ని 3 వారాల పాటు తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని ప్రజలు గమనించి సోమవారం ఉదయం వినతులు ఇచ్చేందుకు కలెక్టరేట్కు కాకూడదని కలెక్టర్ కోరారు.ఉత్సవాల అనంతరం యధాతధంగా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.

# సురక్షా దినోత్సవంపై స్థానికులకు అవగాహన సదస్సు



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా సురక్షా దినోత్సవం సందర్భంగా 22వ డివిజన్ పోచమ్మమైదాన్లోని ఇన్నర్విల్ ఫంక్షన్హాల్లో సురక్షా దినోత్సవ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏసిపి బోనాల కిషన్, సిఐ వెంకటేశ్వర్లు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ బ్యసరాజు కుమారస్వామి విచ్చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ బోనాల కిషన్ మాట్లాడుతూ సమాజానికి పోలీసులు అందిస్తున్న సేవలు అలాగే సీసీ కెమెరాలు రోడ్డు భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, రైతన్నలకు భరోసా, మత ఘర్షణలు, యువత మత్తు పదార్థాల వల్ల కలుగుతున్న నష్టాలు, సామాజిక సేవ పలు అంశాలపై స్థానిక ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నవీన్కుమార్, స్థానిక పెద్దలు, కాలనీవాసులు, మహిళలు, యూత్ నాయకులు, డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కుటుంబ విద్యార్థులకు ప్రోత్సాహకాలు



భీమదేవరపల్లి ప్రభాతవార్త జూన్ 4:

వ్యవసాయ కుటుంబ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలను మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి అందజేశారు. ఆదివారం ఎన్సిఆర్సి ప్రధాన కార్యాలయం ముల్కనూర్ మాజీ కార్యవర్గ సభ్యులు పత్తిపాక పత్తిపాక కొమురెల్లి కుమారుడైన సాయికిరణ్ ఆల్ ఇండియా సివిల్ 460 ర్యాంక్ సాధిచినందుకు ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంక్ అధ్యక్షులు హాజీ ప్రవేశపరీక్షలో 2020.21.22 ప్రతిభ కనబరిచిన 41 మంది విద్యార్థిని విద్యార్థులకు ఐదు లక్షల ఏడు వేల ప్రోత్యాహక బహుమతులు అధ్యక్షులు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మారుపాటి రామ్ రెడ్డి, సంఘ కార్యవర్గ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలను అదుపుచేయడంలో అధునాతన టెక్నాలజీ



**రఘునాథపల్లి, జూన్ 4 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక నేరాలను అదుపుచేయడంలో పోలీసులు అధునాతన టెక్నాలజీని ఉపయోగించి నేరాలను కట్టడి చేయడం జరుగుతుందని జనగామ రూరల్ సీఐ సంతోష్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సురక్ష దినోత్సవం సందర్భంగా ఎస్ఐ చాగర్ల రఘుపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా జనగామ రూరల్ సీఐ సంతోష్ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్రమిస్తే నక్సలైట్ల సమస్య అవుతుందని ఆంధ్ర పాలకులు తెలంగాణ స్వరాష్ట్రాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం జరిగిందని అన్నారు. కానీ నేడు తెలంగాణ రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలు గడిచినా కూడా ఎక్కడా కూడా నక్సలైట్ల సమస్య లేదని ఆయన అన్నారు. స్వరాష్ట్రం సాదించాక పోలీసు వ్యవస్థలో అనేక సమూలమైన మార్పులు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే పోలీస్ వ్యవస్థ ప్రజల వద్దకు చేర్చేందుకే ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని తీసుకరావడం జరిగిందన్నారు. సమాజంలో మహిళలు తలెత్తుకొని తిరిగే విధంగా వారికి ఎలాంటి అన్యాయం జరగకుండా షీ టీమ్ ప్రత్యేక మహిళ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సైబర్ మోసాలపట్ల ప్రజలను అప్రమత్తంగా ఉండి ఆన్‌లైన్ మోసాల బారినపడకుండా 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. మారుమూల ప్రాంతంలో ఎలాంటి సంఘటన జరిగినా బాధితులు 100డయల్‌కు కాల్ చేయగానే కొద్ది నిముషాల్లోనే పోలీసులు అక్కడికి చేరుకుని నేరస్తులను అదుపులోకి తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా గంజాయి తరలించే వారిపట్ల సంఘ విద్రోహ శక్తులపట్ల అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం మణికంఠ, జనగామ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్, ఉపసర్పంచ్ యాదరాములు, పోరెడ్డి రాఘవరెడ్డి, చీమలపాటి శ్రీనివాస్, షత్రాసి రాములు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి



**పాలకుర్తి, జూన్ 4 ప్రభాతవార్త :**
క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయని జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండలంలోని చెన్నూరు గ్రామానికిచెందిన బాలబోయిన సందీప్ గోపాల్‌రావు సహకారంతో నెలరోజులుగా ఏర్పాటు చేసిన ఉచిత వేసవి సాఫ్ట్‌బాల్ శిక్షణ శిబిరం ముగింపు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఆయన అన్నారు. క్రీడాకారులు మంచి ప్రతిభ సాధించి మంచి అవకాశాలు సాధించాలని ఆయన అన్నారు. ఈ శిక్షణ శిబిరం నుంచి మే నెల 25, 26 తేదీలలో నిజామాబాద్‌లో జరిగినటువంటి రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ సెలక్షన్ ట్రైల్స్‌లో కొందరు క్రీడాకారులు పాల్గొన్నారు. శిక్షణ తీసుకున్న క్రీడాకారులు బాలబోయిన స్మైలిక అండర్ 13విభాగంలో జోడు మను శ్రీ అండర్ 11 విభాగంలో, అర్కల శ్రీసాయి అండర్ 11విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 5,6,7తేదీలలో ఏపీలోని అనంతపూర్‌లో జరిగే జాతీయ స్థాయి మినీ సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలో పాల్గొనసున్నారు. అనం తరం జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను కోచ్ బాలబోయిన సందీప్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్వతీ రాజేశ్వరరావు, ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, ఉపసర్పంచ్ ఉపేందర్, అబ్బాస్, నాసర్, దొంతమల్ల గణేష్, నరేష్, అంజయ్య, శ్రీనివాస్, యాకన్న సంతోష్, నరేష్, సాయి పాల్గొన్నారు.

## గుడిస్థలం కబ్జాపై పోలీసుల విచారణ



**రఘునాథపల్లి, జూన్ 4 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని హన్మకొండ –హైదరాబాద్ జాతీయ రహదారి ఆనుకుని సర్వేనంబర్ 316లో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ గుడి స్థలాన్ని కొంతమంది కలిసి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో జనగామ రూరల్ సీఐ సంతోష్, ఎస్ఐ రఘుపతితో కలిసి ఆదివారం మండలకేంద్రంలోని గుడివద్దకు చేరుకుని గ్రామస్తుల సమక్షంలో విచారణ చేపట్టారు. అనంతరం భూమి విక్రయించామని చెబుతున్న లింగాల జోగారెడ్డి వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను పరిశీలించారు. తదుపరి మిగతా ఆధారాలను సేకరించినందుకు విచారణ నిమిత్తం చిరు వానయపారులను సైతం పోలీసులు రమ్మని కోరడం జరిగింది. రిజిస్ట్రేషన్ పత్రాలను ఫోరెన్సిక్‌సెంటర్‌కు పంపించిన అనంతరం దానిపై వచ్చిన ఆధారంగా మిగతా వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. అప్పటి వరకు వివాదాస్పద స్థలంలో ఎలాంటి కట్టడాలు చేపట్టరాదని పోలీసులు హెచ్చరించారు. ఈ విచారణలో జడ్పీటీసీ బొల్లం మణికంఠ, స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్, ఉపసర్పంచ్ యాదరాములు, ఎల్లమ్మ, ముతానయలమ్మ, టెంపుల్ సొసైటీ అధ్యక్షుడు పోరెడ్డి రాఘవరెడ్డి, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జనగామ కల్చరల్, జూన్ 4 ప్రభాతవార్త :**
జనగామ జిల్లా కేంద్రంలోని ఓంసాయి గార్డెన్స్‌లో ఎన్ఎస్‌యుఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గతంలో జనగామలో విద్యారంగంలో విద్యార్థులకోసం పోరాటం చేసిన మిత్రులు చాలా రోజుల తరువాత అంతరు కలిసి ఒక వేదికగా ఏర్పాటు చేసుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని గత అనుభవాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఎన్ఎస్‌యుఐలో గతంలో పనిచేసి వివిధ కారణాల వల్ల మృతిచెందిన మిత్రులను గుర్తు చేసుకుంటు వారి కుటుంబ సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు కడార ప్రవీణ్‌కుమార్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, పత్తిరాజు, యూత్‌కాంగ్రెస్ నాయకులు బనుక శివరాజ్ యాదవ్, ధరావత్ రామకృష్ణ, పాముకుంట్ల మధు, బాలాజీ, మంజునాథ్, మిద్దెపాక సిద్దులు, కుమార్, బొక్కసంపత్‌కుమార్, ప్రజ్ఞాపురం శ్రీధర్, బోనాసి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

## ఘనంగా సురక్షా దినోత్సవం



**లింగాలఘణపురం, జూన్ 4 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాలలో భాగంగా నవాబుపేట గ్రామంలో పోలీస్‌వారి ఆధ్వర్యంలో సురక్షా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, స్పెషల్ ఆఫీసర్, గ్రామ కార్యదర్శి, ఉపసర్పంచ్‌కుమార్, మల్లేశ్, గోసుల శ్రీనివాస్, బూడిద శ్రీను, పయ్యముల గట్టయ్య, అక్కెం జంపయ్య, బొల్లంపల్లి మహేష్, పరుశరాములు రమేష్, మచ్చ వెంకటేశ్, వెల్డి అంజయ్య ప్రజలు, గ్రామ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత మా బాధ్యత



**చిల్పూర్, జూన్ 4 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో సర్పంచ్ ఏదునూరి రవీందర్ ఆధ్వర్యంలో ప్రజల భద్రత బాధ్యత గురించి ఆదివారం చిల్పూర్ మండల ఎస్ఐ వినయ్‌కుమార్ మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్నిచట్టాలు అమలులోకి వచ్చాయని, ప్రజలు ఎటువంటి ఆటంకానికి గురికావద్దని, అత్యవసర సమయంలో 100కి ఫోన్‌చేసిన వెంటనే అందుబాటులో ఉంటామని ఎస్ఐ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు రచ్చ రవీందర్, ఉపసర్పంచ్ కంకటి రాజన్న, ఎంపీటీసీ కంకటి రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం



**జఫర్‌గడ్, జూన్ 4 ప్రభాతవార్త :**
జఫర్‌గడ్ మండలకేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామి గుట్ట సన్నిధిలోగల సీతారామచంద్రస్వామి ఆలయంలో కన్నుల పండువగా అంగరంగ వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి తీర్థప్రసాదం, ఆరగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో లక్ష్మీనరసింహస్వామి కళ్యాణాన్ని వేదపండింతుల మంత్రోత్సవాల మధ్య కళ్యాణాన్ని నిర్వహించారు. ఇట్టి కళ్యాణం తిలకించేందుకు గాను చుట్టుపక్కల గ్రామాలు, మండలాలనుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాదయాత్రకు వెంకటాచార్యులు కృష్ణమాచార్యులు, శ్రీనివాసచార్యులు భక్తులు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతికై దళితబంధు ఆవిష్కరించిన కేసీఆర్

- సీఎం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో దళితబంధు గొప్ప పథకం
- దశాబ్ది ఉత్సవాల్లో దళితబంధు యూనిట్లు ప్రారంభం సంతోషకరం
- వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్



**వేములవాడ, ప్రభాతవార్త :**

దళితుల అభ్యున్నతికై దళితబంధు ఆవిష్కరించిన ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో మొదటి దశలో 10 కోట్లతో 100 స్కీముల్లో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లిలో రాజేష్ ఫోటో అండ్ వీడియో గ్రాఫీ, లక్ష్మీపురంలో భూలక్ష్మి డైయిరీ ఫామ్ మరియు పట్టణ కేంద్రంలోని ఓటారుకారి సుజాత ఫుట్‌వేర్‌ను శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి దశలో 100 యూనిట్లను పారదర్శకంగా ఎంపిక చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో దళితబంధు ప్రత్యేకమన్నారు. దళితుల కుటుంబాల్లో ఆర్థిక స్వావలంబనకు ఈ పథకం ఎంతో కృషి చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ మరో 110 కోట్లతో 1100 యూనిట్లను శాసన సభ్యులకు మంజూరు చేశారని వాటితో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. పట్టుదల, నైపుణ్యంతో ఈ స్కీమును మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు. బ్యాంకు లింకేజ్ లేకుండా నడుస్తున్న స్కీమ్ దళితబంధేనన్నారు. మరో 1100 యూనిట్లను మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వచ్చిన అవకాశాన్ని లబ్ధిదారులు ఉపయోగించుకొని ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. రానున్న రోజుల్లో డబుల్ బెడ్‌రూం ఇండ్లను లబ్ధిదారులకు ఎంపిక చేసి గృహాలు నిర్మిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో అన్ని వాగ్దానాలు పూర్తి చేసి రానున్న రోజుల్లో గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, పట్టణ అధ్యక్షులు పులుగం రాజు, కౌన్సిలర్లు జడల లక్ష్మీ, నరాల శేఖర్, ఇప్పపూల అజయ్, యాచమనేని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు మల్లేశం, బాబూన్, నాయకులు నామాల లక్ష్మీరాజం, కొండ కనకయ్య, గూడూరి మధు, కృపాల్, క్రాంతి, రాము తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలు కాదు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వండి

- అర్ధాంతరంగా ఆగిపోయిన డబుల్ బెడ్‌రూంలను పరిశీలించిన ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రభాతవార్త :**

దశాబ్ది ఉత్సవాల పేరిట సంబరాల కంటే ముందు ఇండ్లులేని పేదలకు డబుల్ బెడ్‌రూంలు అందించే ఆలోచన చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ బస్ డిపో పక్కన అర్ధాంతరంగా ఆగిపోయిన డబుల్ బెడ్‌రూంలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లులేని ఊరు మీరు చూపెడితే అక్కడ మేము ఓటు అడగమని, మరి డబుల్ బెడ్‌రూం ఇండ్లు లేని ఊరు మేము చూపిస్తే వచ్చే ఎన్నికల్లో మీరు ఓటు అడగకుండా ఉండండి అని పేర్కొన్నారు. 2018 ఎన్నికల కంటే ముందు వేములవాడ పట్టణంతో పాటు నియోజకవర్గంలో సుమారు పదివేల పైచిలుకు డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇంకా పూర్తి కాని పనులతో నాసిరకపు నాణ్యతలేని పనులతో అప్పుడే గుంతలు పడుతున్న డబుల్ బెడ్‌రూం నిర్మాణాలను చూస్తే పేద ప్రజలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుందన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అప్పుడు నిర్మాణాలు పూర్తిచేసి పేదలకు డబుల్ బెడ్‌రూంలు అందిస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా పేదలు ఎవరైనా ఇండ్లు నిర్మించుకుంటే 5 లక్షలు నిధులు మంజూరు చేస్తామన్నారు. వడ్లు కొనుగోలులో వడ్లను మాత్రం కొనుగోలు చేస్తలేరు, లారీల కొరత తీరుస్తలేరు కానీ రైతుదినోత్సవం నిర్వహించడం రైతుల పట్ల ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, వకుళాభరణం శ్రీనివాస్, నాయకులు చిలుక రమేష్, ముడికె చంద్రశేఖర్, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, కూరగాయల కొమురయ్య, పాత సత్యలక్ష్మి, కనికరపు రాకేష్, నాగుల విష్ణుప్రసాద్, తోట లహరి, బొజ్జ భారతి, ఎర్రం రాజు, చిలువేరి శ్రీనివాస్‌గౌడ్, పల్లపు రాజేందర్, లింగంపల్లి కిరణ్, వస్తాదు కృష్ణగౌడ్, ఎర్రం ఆగయ్య, దేవేంద్ర, దేవరాజు, రాజనర్సు, ప్రభాకర్‌రెడ్డి, వంగ పర్శరాం, తిరుపతి, అక్కనపల్లి నరేష్, సాబీర్, మర్రిపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.5 కోట్లతో నిర్మించే స్టేడియం పనుల పరిశీలన

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ పట్టణంలో రూ.5 కోట్లతో నిర్మించే స్టేడియం పనులను మున్సిపల్ ఛైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, కౌన్సిలర్లతో కలిసి వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 15లోగా నాణ్యతతో నిర్మాణాలు చేపట్టి పనులను పూర్తి చేయాలని



అధికారులు, ఏజెన్సీ వారిని ఆదేశించారు. స్టేడియం పక్కన డ్రైన్ నిర్మాణం కొరకు కలెక్టర్ నిధులు మంజూరికి సుముఖంగా ఉన్నారని త్వరలో ఆ పనులు కూడా చేపడుతామని తెలిపారు. వేములవాడ పట్టణంలో అన్ని వసతులను పూర్తి చేస్తున్నామని స్టేడియం పనులు కొంత ఆగిపోయి ఉంటే మంత్రి కేటీఆర్ రూ.5 కోట్లు మంజూరు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

పాలకుర్తి వార్త

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చిల్పూర్, జూన్ 4 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్నటువంటి 1992-93సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు 30ఏళ్ల తరువాత కలుసుకుని వారి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈసందర్భంగా వారికి విద్యను అందించిన గురువులను అందరి ఆశీర్వాదాలు తీసుకుని వారిని సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగారెడ్డి, ఆసిరెడ్డి, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, చంద్రసేనారెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, వైకుంఠం, రామచంద్రారెడ్డి, గ్రామసర్పంచ్ కొంగరి రవి, మాజీ విద్యాకమిటీ ఛైర్మన్ బబ్బుల శంకరయ్య, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో మొట్టమొదటి చెస్ట్ ఆస్పత్రి ప్రారంభం



**జనగామ, జూన్ 4 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలో మొట్టమొదటి లక్ష్మీ వెంకటేశ్వర చెస్ట్ అండ్ జనరల్ ఆస్పత్రిని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. డాక్టర్ వి.ప్రవీణ్, కె.లక్ష్మీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ పోకల జమున, కౌన్సిలర్లు బండపద్మ, గాడిపల్లి ప్రేమలతారెడ్డి, ప్రముఖులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి రద్దు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



నేడు (సోమవారం) జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.హెచ్.శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 21రోజులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించుటకు ప్రభుత్వం నిర్ణయించినందున అట్టి కార్యక్రమాల్లో జిల్లా అధికారులు సంబంధిత విభాగాల సిబ్బందిని జిల్లా, మండల, గ్రామస్థాయి ప్రత్యేకాధికారులుగా నియమించినందున కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులు ఎవరూ అందుబాటులో ఉండరు కావున ప్రజలు గమనించి జూన్ 22వరకు కార్యాలయానికి రావద్దని కలెక్టర్ కోరారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## జామా మసీద్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

జూలూరుపాడు, జూన్ 4 - (ప్రభాతవార్త):



మండల కేంద్రంలో జూలూరుపాడులోని జమా మసీద్ కమిటీని ఆదివారం ముస్లీం పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా షేక్ జానీమియా, ప్రధాన కార్యదర్శిగా షేక్ బాలాజీ, షేక్ జాన్‌బాబు, షేక్ మహబూబ్ పాషా, మరో ఐదుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## పేదల ఆధీనంలో ఉన్న భూములకు ప్రభుత్వమే కల్పించుకొని పట్టాలు జారీ చేయాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

పాల్వంచ, జూన్ 4 - (ప్రభాతవార్త):



పట్టణ పరిధిలోని 727 సర్వే నంబర్‌లో పేదల ఆధీనంలో ఉన్న భూములకు ప్రభుత్వం వెంటనే స్పందించి పట్టాలు జారీ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రాకామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి రేవంత్ నగర్ ప్రాంతాన్ని సందర్శించారు. ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం సర్వే నిర్వహించి బీపీఎల్ కింద వారికి గుర్తించి వారికి యాజమాన్య హక్కులు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఒక్కొక్క కుటుం బానికి నివాసయోగ్యానికి అనుకూలంగా స్థలం కేటాయించాలన్నారు. అదే విధంగా 120 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు వచ్చే వరకు బీఎస్పీ పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంతాన్ని నమ్ముకొని జీవిస్తున్న స్థానికులకు నివసించేందుకు సరైన గూడు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, వానపాకుల రాంబాబు, అరిగే గోపికృష్ణ, అజ్మీరా లక్ష్మణ్, బోడా నిర్మల పాల్గొన్నారు.



# సంరక్షణ దినోత్సవ వేడుకలు

**హాజరైన ఎంఎల్ఏ, ఎస్పీ,**

**అడిషినల్ కలెక్టర్**

**బతుకమ్మ ఆడిన**

**మహిళా కానిస్టేబుల్స్**

భూపాలపల్లి, జూన్04, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సురక్షా దినోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా పెట్రో కార్ బ్లూకోర్టు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరు కాగా



ఎస్పీ సురేందర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసిఆర్ రక్షణ శాఖ



విషయంలో ఎంతో శ్రద్ధ చూపటం జరిగిందని, దేశ నేర విభాగ నియంత్రణలో 2వ స్థానంలో తెలంగాణా రాష్ట్రం నిలిచిందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం నూతన వాహనాలను అందించి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారని అన్నారు. రాష్ట్ర రాజధానిలో పోలీస్ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి నేర నియంత్రణలో రాష్ట్రంను అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు. మహిళల భద్రత విషయంలో హోం శాఖ పటిష్ట కార్యాచరణను అమలు చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఎస్పీ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు అనంతరం అనేక మార్పులను చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీ శ్రీనివాస్, డిఎస్పీలు రాములు, రాంమోహన్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జిల్లా పరిషత వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి రూ. 30 కోట్లు

భూపాలపల్లి, జూన్04, (ప్రభాతవార్త)

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో అభివృద్ధి పరచటం కోసం రూ. 30 కోట్లు విడుదల అయినట్లు ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి వెల్లడించారు. ఆదివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో అభివృద్ధి చేయటం కోసం సీఎం కేసిఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్ సహకారంతో 30 కోట్లను విడుదల చేయటం జరిగిందని పేర్కొన్నారు. భూపాలపల్లి పర్యటన సందర్భంగా పట్టణ అభివృద్ధి కోసం 50 కోట్లు కేటాయించాలని మంత్రి కేటిఆర్‌ను కోరగా సానుకూలంగా స్పందించి ముందుగా 30 కోట్లను విడుదల చేసినందున వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రూ 5 కోట్లతో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి ఓసీ జంక్షన్ వరకు బీటీ రోడ్డు విస్తరణ, సైడు కాల్వలు, సెంట్రల్ లైటింగ్ పనులకు కేటాయించామన్నారు. 80



లక్షలతో బాంబులగడ్డ నుండి డంపింగ్ యార్డు వరకు అంతర్గత రోడ్డు నిర్మాణం, రూ1.50 కోట్లతో భాస్కర్‌గడ్డ నుంచి వేశాలపల్లి వరకు అంతర్గత రోడ్డు, రూ. 1.75 కోట్లతో రామాలయం నుండి నుంచి కేటికే 5వ గని వరకు సీసీ డ్రైన్ నిర్మాణ పనులు, రూ. 50 లక్షలతో గాంధీ కాలేజి నుండి జంగేడు రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణం, రూ. 2 కోట్లతో కాసింపల్లి కట్టు కాలువ మీదుగా పెద్దపోచమ్మ దేవాలయం వరకు బ్రిడ్జీతో కూడిన బీటీ రోడ్డు నిర్మాణం, రూ. 4 కోట్లతో మిని స్టేడియం, ఆడిటోరియం నిర్మాణ పనులు, 50 లక్షలతో బీసీ కాలనీలో సీసీ డ్రైన్ నిర్మాణ పనులు, 2.50 కోట్లతో పిల్లోనిపల్లి నుంచి కోంపల్లి వరకు రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, రూ. 45 లక్షలతో మహబూబ్‌పల్లి వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, 50 లక్షలతో పుల్లూరిరామయ్యపల్లి వార్డులో అంతర్గత రోడ్లు, మున్సిపాలిటి పరిధిలో 30 లక్షలతో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు, చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఎంపిపి మందల లావణ్యసాగర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, పలువురు కౌన్సిలర్‌లు సజ్జనపు స్వామి, రవికుమార్, నూనే రాజు, మాడ హరీష్‌రెడ్డి, బుర్రరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైలు ప్రమాదంలో మృతి చెందిన వారికి నష్టపరిహారం ఇవ్వాలి

చండ్రుగొండ, జూన్ 4 - (ప్రభాతవార్త):

రైలు ప్రమాదంలో మృతి చెందిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని సీపీఎం చండ్రుగొండ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం ఉదయం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాయి రాజా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామడుగు వెంకటాచారి మాట్లాడారు. ఒరిస్సా కోరమాండల్ ట్రైన్ ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. సరైన సిగ్నల్స్ వ్యవస్థ లేక, ప్రభుత్వ రైల్వే రంగంలో ఉద్యోగాల నియామకం లేక పోవడం వల్లనే ఇలా జరిగిందని, ఇది దేశంలోనే మూడవ అత్యంత ప్రమాదకరమైన సంఘటనగా చూడటం జరుగుతుందని అన్నారు. గాయాలైనటువంటి వారికి ప్రభుత్వం వైదనయం తక్షణమే అందించాలని కోరారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దిని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, పార్టీ సభ్యులు బత్తుల నాగేశ్వరరావు, అబ్దుల్ రెహమాన్, నాగుల్ మీరా, తలారి కల్యాణ్, తంబళ్ల మంగయ్య, నరసింహరావు, రాజు క ఒండ, వంశీ, రెడ్డిలు పాల్గొన్నారు.



# దళితుల అభ్యున్నతికై దళితబంధు ఆవిష్కరించిన కేసీఆర్

- సీఎం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో దళితబంధు గొప్ప పథకం
- దశాబ్ది ఉత్సవాల్లో దళితబంధు యూనిట్లు ప్రారంభం సంతోషకరం
- వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్



**వేములవాడ, ప్రభాతవార్త :**
దళితుల అభ్యున్నతికై దళితబంధు ఆవిష్కరించిన ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో మొదటి దశలో 10 కోట్లతో 100 స్కీముల్లో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లిలో రాజేష్ ఫోటో అండ్ వీడియో గ్రాఫీ, లక్ష్మీపురంలో భూలక్ష్మి డైయిరీ ఫామ్ మరియు పట్టణ కేంద్రంలోని ఓటారుకారి సుజాత ఫుట్‌వేర్‌ను శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి దశలో 100 యూనిట్లను పారదర్శకంగా ఎంపిక చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో దళితబంధు ప్రత్యేకమన్నారు. దళితుల కుటుంబాల్లో ఆర్థిక స్వావలంబనకు ఈ పథకం ఎంతో కృషి చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ మరో 110 కోట్లతో 1100 యూనిట్లను శాసన సభ్యులకు మంజూరు చేశారని వాటితో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. పట్టుదల, నైపుణ్యంతో ఈ స్కీమును మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు. బ్యాంకు లింకేజ్ లేకుండా నడుస్తున్న స్కీమ్ దళితబంధేనన్నారు. మరో 1100 యూనిట్లను మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వచ్చిన అవకాశాన్ని లబ్ధిదారులు ఉపయోగించుకొని ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. రానున్న రోజుల్లో డబుల్ బెడ్‌రూం ఇండ్లను లబ్ధిదారులకు ఎంపిక చేసి గృహాలు నిర్మిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో అన్ని వాగ్దానాలు పూర్తి చేసి రానున్న రోజుల్లో గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, కౌన్సిలర్లు జడల లక్ష్మి, నరాల శేఖర్, ఇప్పపూల అజయ్, యాచమనేని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు మల్లేశం, బాబూన్, నాయకులు నామాల లక్ష్మిరాజం, కొండ కనకయ్య, గూడూరి మధు, కృపాల్, క్రాంతి, రాము తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలు కాదు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వండి

- అర్ధాంతరంగా ఆగిపోయిన డబుల్ బెడ్‌రూంలను పరిశీలించిన ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రభాతవార్త :**
దశాబ్ది ఉత్సవాల పేరిట సంబరాల కంటే ముందు ఇండ్లులేని పేదలకు డబుల్ బెడ్‌రూంలు అందించే ఆలోచన చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ బస్ డిపో పక్కన అర్ధాంతరంగా ఆగిపోయిన డబుల్ బెడ్‌రూంలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లులేని ఊరు మీరు చూపెడితే అక్కడ మేము ఓటు అడగమని, మరి డబుల్ బెడ్‌రూం ఇండ్లు లేని ఊరు మేము చూపిస్తే వచ్చే ఎన్నికల్లో మీరు ఓటు అడగకుండా ఉండండి అని పేర్కొన్నారు. 2018 ఎన్నికల కంటే ముందు వేములవాడ పట్టణంతో పాటు నియోజకవర్గంలో సుమారు పదివేల పైచిలుకు డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇంకా పూర్తి కాని పనులతో నాసిరకపు నాణ్యతలేని పనులతో అప్పుడే గుంతలు పడుతున్న డబుల్ బెడ్‌రూం నిర్మాణాలను చూస్తే పేద ప్రజలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుందన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అప్పుడు నిర్మాణాలు పూర్తిచేసి పేదలకు డబుల్ బెడ్‌రూంలు అందిస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా పేదలు ఎవరైనా ఇండ్లు నిర్మించుకుంటే 5 లక్షలు నిధులు మంజూరు చేస్తామన్నారు. వడ్లు కొనుగోలులో వడ్లను మాత్రం కొనుగోలు చేస్తలేరు, లారీల కొరత తీరుస్తలేరు కానీ రైతుదినోత్సవం నిర్వహించడం రైతుల పట్ల ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, వకుళాభరణం శ్రీనివాస్, నాయకులు చిలుక రమేష్, ముడికె చంద్రశేఖర్, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, కూరగాయల కొమురయ్య, పాత సత్యలక్ష్మి, కనికరపు రాకేష్, నాగుల విష్ణుప్రసాద్, తోట లహరి, బొజ్జ భారతి, ఎర్రం రాజు, చిలువేరి శ్రీనివాస్‌గౌడ్, పల్లపు రాజేందర్, లింగంపల్లి కిరణ్, వస్తాదు కృష్ణగౌడ్, ఎర్రం ఆగయ్య, దేవేంద్ర, దేవరాజు, రాజనర్సు, ప్రభాకర్‌రెడ్డి, వంగ పర్శరాం, తిరుపతి, అక్కనపల్లి నరేష్, సాబీర్, మ్రరిపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.5 కోట్లతో నిర్మించే స్టేడియం పనుల పరిశీలన

**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ పట్టణంలో రూ.5 కోట్లతో నిర్మించే స్టేడియం పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, కౌన్సిలర్లతో కలిసి వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 15లోగా నాణ్యతతో నిర్మాణాలు చేపట్టి పనులను పూర్తి చేయాలని



అధికారులు, ఏజెన్సీ వారిని ఆదేశించారు. స్టేడియం పక్కన డ్రైన్ నిర్మాణం కొరకు కలెక్టర్ నిధులు మంజూరీకి సుముఖంగా ఉన్నారని త్వరలో ఆ పనులు కూడా చేపడుతామని తెలిపారు. వేములవాడ పట్టణంలో అన్ని వసతులను పూర్తి చేస్తున్నామని స్టేడియం పనులు కొంత ఆగిపోయి ఉంటే మంత్రి కేటీఆర్ రూ.5 కోట్లు మంజూరు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా దశాబ్ది ఉత్సవాల వీడియో సాంగ్ ఆవిష్కరణ



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మేడికాల అంజయ్య రూపొందించిన తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల వీడియో గీతాన్ని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు తెలంగాణ సాధించిన అభివృద్ధిని, వివిధ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కలిగించేలా, వీడియో గీతాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. దేశ ప్రగతిలో ముందు నిలుస్తూ తెలంగాణ నేడు దశాబ్ది పండుగ ఉత్సవాలను జరుపుకుంటుంది చూడు అంటూ సాగే ఈ గీతంలో అమరవీరుల స్థూపం, నూతన సచివాలయం, అంబేద్కర్, విగ్రహం, మెట్రో రైల్ ప్రాజెక్టు, కాళేశ్వరం వంటి ప్రతిష్టాత్మక నిర్మాణాలు, టి హబ్, కమెండ్ కంట్రోల్ వంటి సేవలు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతుభీమా, దళితబంధు వంటి సంక్షేమ పథకాలను ఆదరంగా రూపొందించిన ఈ వీడియో గీతం పలువురి ప్రశంసలు అందుకుందన్నారు. దీనికి గీత రచయిత ఆడెపు రవీందర్, సంగీతం, గానం పూర్ణచందర్ బైరి, గాయిత్రి, విజువల్స్, ఎడిటింగ్ రూపకల్పన మేడికల అంజయ్య చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, నాయకులు నామాల లక్ష్మిరాజం, కొండ కనకయ్య, గూడూరి మధు, జడల లక్ష్మి, శ్రీను, పొలాస నరేందర్, కృపాల్, జోగిని శంకర్, నీలం కళ్యాణి, పుల్కం రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల కోసమే సీఎం కేసీఆర్ దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారు

- ప్రజలు గమనించాలి
- బిజెవైఎం మండల అధ్యక్షుడు కోల ఆంజనేయులు




**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బిజెవైయం నాయకులు ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు కోల ఆంజనేయులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు దగాపడ్డందుకా ఈ దశాబ్ది ఉత్సవాలు అని ప్రశ్నించారు. పోలీసుల పహారాలో రైతు దినోత్సవాలు జరిపి, ప్రశ్నించిన రైతులను బెదిరించడమా అని మండిపడ్డారు. తొమ్మిదేళ్ళ కింద రాష్ట్ర అప్పులు 60 వేల కోట్లు ఉంటే ఇప్పుడు 6 లక్షల కోట్లున్న మాట వాస్తవం కాదా అంటూ ఆరోపించారు. కుప్పలు తెప్పలుగా అప్పులు చేసి భవిష్యత్ తరాలపై మోయలేని భారం మోపిన ఘనత సీఎం కేసీఆర్‌ది అని ఫైర్ అయ్యారు. పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు ఇబ్బందులు పడుతుంటే రైతు దినోత్సవాలు జరపడానికి సిగ్గుండాలని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల కోసమే సీఎం కేసీఆర్ ఉత్సవాలను నిర్వహిస్తున్నారని, ప్రజలు గమనించాలన్నారు. వడ్లు అమ్ముడు పోక రైతులు రోడ్లు ఎక్కుతుంటే ఉత్సవాల పేరిట వేడుకలు చేసుకుంటున్న మిమ్మల్ని ఏమనాలో అర్థం కావడం లేదన్నారు. ప్రజా సమస్యలపై ఒక ప్రతిపక్ష పార్టీగా పోరాడుతూనే ఉంటామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పతనం ఖాయమన్నారు. ఈ సమావేశంలో బిజెవైఎం ఉపాధ్యక్షుడు మంచిగట్ల ప్రసాద్, ఉపాధ్యక్షుడు సాయికుమార్, ప్రశాంత్, కన్నె అరుణ్, వాసాల ప్రసాద్, రజనీకాంత్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లకోసమే ఎంపిటీసి పదవా..?



నెల్లికుదురు, జూన్ 4, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ఎంపిటీసిలు తమను గెలిపించిన ప్రజలకు ఏమాత్రం అభివృద్ధి పనులు చేయకుండా, కేవలం ఉత్సవ విగ్రహాలుగానే మిగిలిపోతున్నారని, కానీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లకోసమే ఎంపిటీసి పదవా..? అని మండలంలోని రత్తిరాంతండ ఎంపిటీసి గుగులోతు మదన్‌లాల్ ప్రభుత్వ తీరును ప్రశ్నించారు. ఆదివారం మండలంలోని నల్లగుట్ట తండాలో కరీంనగర్ ఎంపి బండి సంజయ్ నిధుల నుండి రూ.5లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు ఎంపిటీసి మదన్‌లాల్ చేతుల మీదుగా స్థానిక సర్పంచ్ బీముడుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.....ప్రస్తుతం రాష్ట్రంలో ఇంతోఅంతో గ్రామాలు అభివృద్ధి చెందుతుందంటే అది కేవలం భారత ప్రధాని నరేంద్రమోడీ గ్రామపంచాయతీలకు అందచేస్తున్న నిదులతోనే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాతీలకు నిధులు ఇవ్వకుంటే ఏలా అభివృద్ధి చెందుతాయన్నారు. కేసిఅర్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడానికే తప్ప ఏమి లేదన్నారు. ఎంపిటీసిలకు ప్రభుత్వం ఏమాత్రం గౌరవం లేదని, నిధులు లేవని, కనీసం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకమైన కుర్చీలు కూడ లేవని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, హచ్చు, వెంకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## రూ.10లక్షలు ఇస్తానంటిరి, కేసిఅర్ సారు ఏవి నిధులు..!



ఇనుగుర్తి, జూన్ 4, ప్రభాతవార్త

ఇటీవల మహా..బాద్ కలెక్టర్ కార్యాలయ భవన సముదాయం ప్రారంభానికి విచ్చేసి ముఖ్యమంత్రి కేసిఅర్ ప్రతి గ్రామ పంచాయతీకి రూ.10లక్షలు ఇస్తానంటిరి కేసిఅర్ సారు, అ నిధులు ఏవి ఏమయ్యాయని..! మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన మండల కాంగ్రేస్ నాయకులు బైరు శ్రీనివాస్ అరోపించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ...నిర్మల్ సభలో నిన్న ప్రతి గ్రామ పంచాయతీకి రూ.10లక్షలు మంజూరి చేస్తానని ప్రకటించారు. నాడు ప్రకటించిన మహాబాద్ సభలో జిల్లా అన్ని గ్రామపంచాయతీలకు రూ.10లక్షలు మంజూరి చేస్తానని ప్రకటించిన మీరు మహాబాద్ జిల్లాలో ఏ గ్రామపంచాయతీలకు ఇచ్చారని ప్రశ్నించారు. ఏ గ్రామపంచాయతీలకు ఇవ్వకున్న ఇలా ఎక్కడకువెళ్తె అక్కడ జనాలను అకట్టుకోవడం కోసం గజకర్ణ విద్యగా హామీల ముఖ్యమంత్రిగా మిగిలిపోతురన్నారు. తెలంగాణ ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జేట్‌గా ఉన్న తెలంగాణను అప్పుల పాలు చేసిన అపర చాణిక్య ముఖ్యమంత్రివి మీరేనన్నారు. మీ అపరి చాణిక్య, గజకర్ణ, గోకర్ణ విలువిద్యల పాలనలో గ్రామ పంచాయతీల సిబ్బంది జీతాలు లేక ఆకలికేకలు పెడ్తున్నారన్నారు. ఇకనైనా తెలంగాణ సామాజం మేల్కొని ఈ అబద్ధపు భూటకపు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని కాంగ్రేస్ పార్టీని అఖండ మేజారీతో గెలిపించుకుని, రైతు రాజ్యం తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు తమ్మడపల్లి సతీష్, నాయిని కొమురయ్య, బైరు వేణు, బైరు రాజేష్, గండు అజయ్, మర్ద హరికృష్ణ, పార్టీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# పండించిన ధాన్యాన్ని కొనలేని ప్రభుత్వం

**- రైతు దినోత్సవం పేరుతో సంబరాలా..!**

**- జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ సురేందర్‌రెడ్డి**



మంథని రూరల్ – ప్రభాతవార్త

రైతు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పోసి నెలరోజులు కావస్తున్నను ఇంత వరకు ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకుండా రైతుల ఊసురు పోసుకుంటూ నేడు రైతు దినోత్సవం పేరుతో బిఆర్ఎస్ నాయకులు, అధికారులు సంబరాలు జరుపుకోవటం విడ్డూరమని కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కన్నాల గ్రామంతో పాటు పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. . ఈ సందర బ్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు గత నెలరోజుల నుండి పడిగాపులు కాస్తున్నారని నెలరోజులైన రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయటం లేదని ఆయన పేర్కొన్నారు. ఒక పక్క వర్షాకాల సమీపిస్తున్నను అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆకాల వర్షాలకు వరిధాన్యం తడిసి అనేక కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రంగుమారిపోయిందని రంగు మారిన ధాన్యాన్ని మిల్లరు కొనుగోలు చేయటం లేదని దీనితో రైతులు మరింత ఆవేదనకు గురవుతున్నారని ఆయన అన్నారు. రైతు పంట వేసిన నాటి నుండి విక్రయించుకునే వరకు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతు పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందన్నారు. తమ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని మండలంలో అనేక కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆందోళన చేస్తు నిరసనలు చేస్తున్నను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా రైతు దినోత్సవం పేరుతో గ్రామాల్లో సంబరాలు జరుపుకోవటం ఎంతరకు సమంజసమన్నారు. రైతులు సంతోషంగా ఉన్న సమంయలో సంబరాలు చేసుకోవాలన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్: చేశారు. ఆయన వెంట నాయకులు పర్శవేన మోహన్, భండారి వరప్రసాద్, అయిలి ప్రసాద్, తిరుపతి ఉన్నారు.

# 26 ఏళ్ల తరువాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. 26 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసుకొని వారికి విద్యా బోధనలు నేర్పిన గురువులతో కలిసి విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఆయా వృత్తులలో స్థిర పడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను గుర్తు చేసుకుంటూ తమ వయస్సును మరిచి నృత్యాలు చేస్తూ ఆట లాడుతూ కోలాటం ఆడుతూ పాటలు పాడుతూ సంబురాలు చేసుకున్నారు. తాను చదువుకున్న పాఠశాలలో కలిసి తిరిగి పూర్వ అనుభవాలను స్మరించుకున్నారు. తమ కుటుంబ నేపథ్యాలను, కష్ట సుఖాలను ఒకరికొకరు పంచుకున్నారు. పూర్వ విద్యార్థులతో ఆరోగ్యపరంగా ఇబ్బందులలో ఉన్న పేదరికంలో ఉన్న వారికి సహాయ, సహకారాలను అందించాలని, కష్ట సమయంలో ఆదుకోవాలని ఈ సందర్భంగా అంతా కలిసి తీర్మానించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుఏతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో గౌరవం పొందినప్పుడే పూర్తి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థుల ఉన్నత స్థితిగతులను తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తదుపరి విద్యార్థులంతా కలిసి గురువులను శాలువాలతో సన్మానించి, మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అబ్రమేని దేవేందర్, కరెడ్ల యాదగిరి బాల్ నర్సు, రాజు, శంకర్, మహేష్, అమృత్ రావు, మంజూల, జ్యోతి తదితరులున్నారు.

## త్రాగునీరు అందివ్వడమే సిఎం లక్ష్యం : ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట, జూన్ 4, ప్రభాతవార్త

ప్రజలందరికి సురక్షితమైన త్రాగునీరు అందివ్వడమే సిఎం కేసిఅర్ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని దూప్‌సింగ్ తండ, పూసల తండ, చర్ల తండ, పాండ్య తండ, బంగారు తండ, గోల్‌బొడ్కా తండ, రామన్నగూడెం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ....రాష్ట్రంలోని ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించేందుకు మిషన్ బగీరథ పథకాన్ని తీసుకొచ్చి ఊరూర నేడు త్రాగునీటిని అందిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమైంత్రి కేసిఅర్ అన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు కేసిఅర్ పక్షాని నిలపడి మరోసారి కేసిఅర్ ప్రభుత్వాన్ని తీసుకొద్దామని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శాంతి, సరోజ, నర్సయ్య, రైతు బంధు జిల్లా సభ్యులు తోట సురేష్, బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్, వైస్ ఎంపిపి దేవేందర్ నాయక్, పార్టీ జిల్లా నాయకులు టేకుల యాదగిరిరెడ్డి, కొండారెడ్డి, కిషన్ నాయక్, రామన్న, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు వంశీనాయక్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మగుడి వార్షికోత్సవం



గూడూరు, జూన్ 4, ప్రభాతవార్త

పట్టణంలోని పాకాల వాగు ఒడ్డున గత సంవత్సరం యాదవుల ఆధ్వర్యంలో నిర్మించిన గంగమ్మతల్లి గుడి ప్రథమ వార్షికోత్సవాన్ని రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకల్లో గూడూరు, చంద్రుగూడెం ప్రాంతాలకు చెందిన పలు యాదవ కుటుంబాల వారు ఈనెల 3 ఉదయం నుండే గంగమ్మతల్లి గుడి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. నెక్కొండ ప్రాంతానికి చెందిన అర్చకుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణ పుణ్యావహవచనంతో పాటు హోమాలు నిర్వహించారు. వేడుక సాంప్రదాయంలో భాగంగా శనివారం రా త్రి 11 గంటల సమయంలో యాదవులు గంగమ్మతల్లికి బోనాలు సమర్పించేందుకు అవసరమైన సామాగ్రితో ఉన్న గంపలను అలంకరించి ఉరేగింపుగా గుడి వద్దకు తరలించారు. అదే రాత్రి పటా ్నలు వేసి పూజలు చేసారు. గుడి ప్రాంగణంలోనే నిద్ర చేసి ఆదివారం ఉదయం పట్నాలు తొక్కిన తర్వాత బోనాలు సమర్పించే కార్యక్రమం చేపట్టారు. యాదవ మహిళలు నైవేద్యంతో తయారు చేసిన బోనాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకలను పెద్ద గొల్ల పుట్ట లింగయ్య, సారగొల్ల బత్తుల మల్లయ్య, ఆలయ కమిటి చైర్మన్ చీరబోయిన కుమారస్వామిల ఆధ్వర్యంలో నిర్వహించారు. గుడి నిర్మించి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట తర్వాత మూడేళ్ల పాటు ఈ వేడుకలు నిర్వహించడం జరుగుతందని తెలిపారు. ఇదిలా ఉండగా గూడూరు-నెక్కొండ ప్రధాన రహదారిపై పాకాల వాగు వద్ద ఈ గుడి ఉండడంతో ఇక్కడ జరిగిన వేడుకలు ఆ మార్గంలో వెళ్లే వారిని ఆకట్టుకున్నాయి.

# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా ముందుకు

**- పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు ముందుకు సాగడం జరుగుతుందని పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ అన్నారు. ఆదివారం రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సురక్షా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటు తరువాత పోలీసు శాఖలో అనేక మార్పులు వచ్చాయని, దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. పోలీసు శాఖలో హౌసింగ్ బోర్డు ద్వారా కార్యాలయాలకు ప్రత్యేక నూతన భవనాలు, పోలీసులకు ప్రత్యేక వాహనాలు ఇలా అనేక రకాలుగా సౌకర్యాలను కల్పిస్తుందని, వీటిని ఉపయోగిస్తూ నేరాలను నియంత్రించడం, నేరస్థులను పట్టుకోవడంలో పోలీసు శాఖ ఉత్సాహంతో పని చేస్తుందని అన్నారు. పోలీసుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని అన్నారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## గోదావరిఖని కూరగాయల మార్కెట్ హమాలీల సమస్యలను పరిష్కరించాలి



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో పని చేస్తున్న హమాలీల సమస్యలను పరిష్కరించాలని ఎఐటియుసి అనుబంధ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.ఎ.గౌస్, కండె లక్ష్మయ్యలు డిమాండ్ చేశారు. ఆదివారం కూరగాయల మార్కెట్‌లో జరిగిన హమాలీ కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిత్యం గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో హమాలీ కార్మికులు జీవన పోరాటం సాగిస్తున్నారని, వారి గత నాలుగు సంవత్సరాల క్రితం పెంచిన కూలీ రేట్లు చెల్లిస్తున్నారని, గడువు ముగిసినా ఇంత వరకు హోల్ సేల్ కూరగాయల వ్యాపారులు కూలీ రేట్లు ఇంత వరకు పెంచలేదని అన్నారు. దీంతో వారి కుటుంబాలను దయానీయ పరిస్థితుల్లో నెట్టుకురావాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే ఈ విషయంపై వ్యాపారుల దృష్టికి తీసుకు పోయామని, త్వరలో సమావేశం నిర్వహించాలని కోరినప్పటికీ ఇంత వరకు స్పందించలేదని, వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సమ్మె చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర 3వ మహాసభలు జూన్ 6, 7 తేదీల్లో మేడ్చల్‌లో జరుగుతున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి రాజారత్నం పిలుపునిచ్చారు. ఈ మేరకు గోదావరిఖనిలోని భాస్కర్ రావు భవన్‌లో ఆదివారం మహాసభల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. మహాసభలకు మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎజ్జ రాజయ్య, జూల మోహన్, టి.రమేష్ కుమార్, మాటూరి రాంచందర్, జాలిగం రాజు, గాజుల రాజు తదితరులున్నారు.



## వాహనం పేరిట మోసం

వీర్నపల్లి, ప్రభాతవార్తః

వీర్నపల్లి మండలం భూక్యతండాకు చెందిన ఓ వ్యక్తిని సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేశారు. తక్కువ ధరకే వాహనం ఉందని మోసగించారు. ఈ ఘటన శనివారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం...ఓ వెబ్‌సైట్‌లో తక్కువ ధరకే వాహనం వస్తుందని తెలియడంతో సంబంధిత నంబర్‌కు ఫోన్ చేశాడు. వారు చెప్పిన మాటలు నమ్మి 22 వేల వరకు పంపించాడు. తీర వాహనం రాకపోవడంతో మోసపోయినట్లు గ్రహించాడు. ఆతర్వాత పోలీసులను సంప్రదించాడు. పోలీసులు అవగాహన కల్పిస్తున్న

## ఆయిల్‌పామ్ సాగులో ఎదుగుతున్న జిల్లా

గూడూరు, జూన్ 4, ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లాలో వర్షాధారిత పంటల సాగు స్థాయి నుండి ఆయిల్‌పామ్ సాగు వరకు రైతులు ఎదిగారని, ఇదొక శుభ పరిణామమని జిల్లా కలెక్టర్ శశాంక హర్షం వ్యక్తం చేసారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బొద్దుగొండ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ జిల్లాలో వ్యవసాయసాగు అభివృద్ధి గురించి మాట్లాడారు. రెండేళ్ల క్రితం జిల్లాలో కేవలం ఐదు వందల ఎకరాల్లో మాత్రమే ఆయిల్‌పామ్ సాగు చేయగా అది గత సంవత్సరం 4800 ఎకరాలకు చేరిందని, ఈ సంవత్సరం 7200 ఎకరాల్లో సాగు లక్ష ్యంగా పెట్టుకున్నారని అన్నారు. వ్యవసాయరంగంలో అందరికంటే తమ నైపుణ్యాలను ప్రదర్శించి అధిక దిగుబడులకు కృషి చేసే రైతులు పంటకాలాన్ని ఒక నెల ముందుకు జరపాలని ప్రభుత ్వం చేస్తున్న సూచనలను కూడా స్వాగతించాలని కలెక్టర్ కోరారు. జూన్ మాసంలోనే వరినాట్లు వేయడం వల్ల వాతావారణ మార్పుల ద్వారా సంభవించే విపత్తుల వల్ల కలిగే నష్టాన్ని నివారించవచ్చన్నారు. వర్షాకాలం సాగు ఒక నెల ముందుకు జరిగితే యాసంగి కూడా అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో సాగు ప్రారంభించే అవకాశం ఉంటుందని, మార్చిలోగా దిగుబడులు చేతికందుతాయని, అప్పుడు మార్కెటింగ్, ధాన్యం తరలింపులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ధాన్యం గింజ కూడా నాణ్యతగా వస్తుందని, పొడవుగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ ్యవసాయరంగానికి అన్ని రంగాలకంటే ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్న క్రమంలో రైతులు కూడా ఈ అవకాశాలను సది ్వనియోగం చేసుకోవాలన్నారు. రైతుబంధు, రైతు భీమా దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదన్నారు. రైతుల కొరకు గ్రామాలలో ప్రతే ్యక వేదికల ఏర్పాటు కూడా తెలంగాణ రాష్ట్రంలోనే ఉందన్నారు. దీనిని బట్టి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించవచ్చన్నారు.

## నిరుపేద చిన్నారుకు పాకెట్ మనీ

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొ రేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ తన కూతురు పెద్దెల్లి దేదీప్య 8వ జన్మదిన వేడుకలను సంజయ్ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారిచే కేక్ కట్ చేయించారు. జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు పాకెట్ మనీని అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు దయానంద్ గాంధీ, అంగన్‌వాడీ టీచర్స్ పోతన విజయ, వకుల తిరుమల, షమీమా, ఆయా భూలక్ష్మి, బస్తీ పెద్దలు అట్ల జగ్గయ్య, గడ్డం రాజేష్, పెద్దెల్లి ప్రవీణ్, యాసాల శేఖర్ తదితరులున్నారు.

## రంగనాథ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మండలంలోని బొంపల్లి గ్రామంలో శ్రీ భూగోదా సమే శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు ఆదివారం పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతోపాటు ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. కార్యక్రమంలో గోపగాని సారయ్య గౌడ్, నూగిల్ల మల్లయ్య, ఎడెల్లి శంకర్, గంగుల వెంకటేష్, గుర్రాల రాజు, జెడల రాజు, మొలగూరి శ్రీనివాస్, సెల్ రాజు, గుర్రాల రవి, తిరుపతి తదితరులున్నారు.

## ఫాస్టర్ మాణిక్యం అకస్మిక మృతి

**- నివాళులు అర్పించిన జడ్పీ చైర్మన్**

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని సియోను ప్రార్థన మందిరం సీనియర్ ఫాస్టర్ పల్లె మాణిక్యం శనివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. మంథని నియోజకవర్గం ఫాస్టర్ల అసోషియేషన్ అద్యక్షునిగా గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఫాస్టర్ మాణిక్యం మృతిపట్ల నియోజకవర్గంలోని ఫాస్టర్లు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాణిక్యం ఫాస్టర్ చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఫాస్టర్ మాణిక్యం మృతి విషయం తెలుసుకున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధు మాణిక్యం మృతదేహానికి నివాళులు అర్పించారు.

# మతోన్మాద అవినీతి రాజకీయాలను తుదముట్టించాలి

## కేరళ ప్రొటెం స్పీకర్ కేకే రేమా.. దోపిడి రహిత పాలనకై కమ్యూనిస్టులం ఐక్యం కావాలి



నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త

దేశంలో పెరిగిపోతున్న మతోన్మాదా అవినీతి రాజకీయాలను తుదమెట్టిస్తే తప్ప ప్రజలకు మేలు జరగదని కేరళ ప్రొటెం స్పీకర్, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య జాతీయ ఉపాధ్యాక్షురాలు కేకే రేమా అన్నారు. ఈ రోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్లీనరీ సమవేశాల సందర్భంగా నర్సంపేటలో పాఖాల రోడ్డు నుంచి బస్టాండు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాంరాజ్ టాకీస్ గ్రౌండ్‌లో వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేకే రేమా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఇండియా దోపిడి నుంచి విముక్తి కావాలని ప్రజలు సమాన హక్కులు కలిగి ఉండాలని కుల మత ప్రాంత విభేదాలు లేకుండా ప్రజాస్వామ్యంగా జీవించే హక్కు అందరికీ అమలు కావాలని విద్యా వైద్యం కూడు గూడు ఉపాధి హక్కు అందరికి కల్పించాలని కమ్యూనిస్టులు పోరాడుతుంటే అందుకు వ్యతిరేకంగా హక్కులను కాలరాసి ఐక్యతను చిన్నాభిన్నం చేసి దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ శక్తులు కట్టబెట్టి స్వార్థ్యపూరిత ప్రయోజనాల కోసం ఓట్లు సీట్లు అధికారం కోసమే పెట్టుబడిదారి అనుకూల పార్టీలు ముందుకు సాగుతున్నాయని ఈ క్రమంలో బిజెపి మోడీ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి మతోన్మాదాన్ని సైతం ప్రేరేపించి రాజకీయ లబ్ధిని పొందుతుందని ఆరోపించారు. దేశీయ వ్యవసాయాన్ని దివాలా తీయించి రైతులను కూలీలుగా మార్చి కట్టుబానిసలుగా చేసేందుకే నల్ల చట్టాలను రూపొందించిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు గత హామీలను విస్మరించిన మోడి ప్రభుత్వం మల్లి కొత్త నాటకాలను తెరలేపిందని అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారానే ప్రజా వ్యతిరేక పాలకులకు గుణపాటం వస్తుందని ఇది చరిత్ర చెప్పిన సత్యం అన్నారు. ఆ దిశలో ఎంసిపిఐయు కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బూర్జువ భూస్వామ్య పెట్టుబడిదారి పాలకులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యం కావాలని అప్పుడే కమ్యూనిస్టులకు ప్రజలకు విశ్వాసం పెరుగుతుందని ఎంసిపిఐయు జాతీయ ప్రధాన కార్యదర్శి కా.మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. దేశంలో ఉత్పత్తి శక్తులైన బిసిలు, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలు రోజు రోజుకు ఆర్థికంగా వెనుకబడి పోతున్న దేశ, రాష్ట్ర బడ్జెట్లు పెరిగిపోతున్నాయని జనాభాలో తమ వాటాకు అనుగుణంగా బడ్జెట్ సంపాదన ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోరాడుతున్న సామాజిక పోరాటాలను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. కనీసం బీసీ జన గణణ కూడా చేపట్టకుండా వివక్షత ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టు పార్టీలు సైతం ఎవరి ఇష్టానుసారంగా వారు విలువలకు తిలోదకాలు ఇచ్చి భూర్జువ పార్టీలతో పొత్తు పెట్టుకోవడం అసెంబ్లీ పార్లమెంట్ సీట్ల కోసం అంటకాగడం ప్రజలలో వ్యతిరేకత వస్తుందన్నారు. పెరిగిపోతున్న ప్రజా సమస్యలపై మతోన్మాద విధానాలపై కమ్యూనిస్టులు సామాజిక శక్తులు ఐక్యంగా ఉద్యమించి దేశానికి అండగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కాటం నాగభూషణం, వల్లెపు ఉపేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కా.గాదెగోని రవి, కేంద్ర కమిటి సభ్యులు సెలినా కుంబం, సుకన్య, వనం సుధాకర్, వరికుప్పల వెంకన్న, వస్కుల మట్టయ్య, గోనె కుమారస్వామి, ఎన్‌రెడ్డి హంసారెడ్డి, తూకారం నాయక్, ఎస్‌కే.నజీర్, కన్నం వెంకన్న, రాష్ట్ర నాయకులు నర్ర ప్రతాప్, నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, వస్కుల సైదమ్మ, మైదం శెట్టి రమేష్, తుడుం అనిల్, జబ్బర్‌నాయక్, సావిత్రి, గడ్డం నాగార్జున, కర్ర రాజిరెడ్డి, రాజాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# అంటితో పెనవేసుకున్న సాంబశివుడి గుట్టు వీడేనా

ములుగు జిల్లా ప్రభాతవార్త:

రైతులను ఉద్ధరించడం కోసమే పుట్టిన ఆపద్భాంధవుడులా నిత్యం ఫోటోలకు ఫోజులిస్తూ ఆ పలుకుబడిని అడ్డం పెట్టుకుని చేసేవన్నీ అక్రమాలే... నాటి అక్రమ పాసుపుస్తకాల వ్యవహారం నుండి నేడు అక్రమంగా పట్టాలు చేయించుకున్న వైనం వరకు అంత అక్రమమే... అనునిత్యం బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండాల్సిన ఓ ఎర్ర జెండా పార్టీ గిరిజనేతర నేత తన ఏలుబడిలో ఉన్న పలుకుబడితో భూ ప్రక్షాళనలో భూ కుంభకోణానికి తెరలేపిన ఈ ఎర్రజెండా పార్టీ నేత 1/70 చట్టాలకు విరుద్ధంగా ఎస్.అనిత రెడ్డి పేరు మీద అక్రమార్గాన పట్టా పొంది. అదే పట్టా భూమిని వారసత్వం పేరుతో ఎన్.స్నేహలత రెడ్డికి కట్టబెట్టిన వైనం కళ్లకు కట్టినట్లు కనబడుతుంది. ఆదివాసీ చట్టాలను చుట్టాలుగా మార్చుకున్న ఈ వ్యవహారంపై ఓ ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈ అక్రమ పట్టాల వ్యవహారంపై పూర్తిస్థాయిలో సమాచారం అక్రమ పట్టాల వ్యవహారం చిట్టా విప్పే పనిలో పడ్డారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కి సమాచారం తెలియజేశారని వినికిడి. ఈ అక్రమ పట్టాల వ్యవహారానికి మూల పురుషుడిగా ఉన్న తహసిల్దార్ అంటితో అక్రమ పట్టాలకు దత్తపుత్రుడుగా నిలిచిన సాంబశివుడి లోగుట్టుకి త్వరలోనే తెరపడనుంది.






# పటిష్ఠంగా పోలీసు వ్యవస్థ

## ఘనంగా సురక్షా దినోత్సవ వేడుకలు

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పటిష్టగా ఉందని, న్యూయార్క్‌లో మాదిరిగా తెలంగాణ పోలీసులు కేసుల పరిష్కారంకోసం వేగంగా పనిచేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తెలంగాణరాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జనగామ పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణం నుంచి పోలీసు సురక్షా దినోత్సవ ర్యాలీని మంత్రి దయాకర్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎన్‌ఎంఆర్ గార్డెన్‌లో డీసీపీ సీతారాం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాకముందు పోలీసుశాఖ అనేక ఇబ్బందులు ఎదుర్కొనేదని, ఇప్పుడు రాష్ట్రం వచ్చిన తరువాత వారికి కావాల్సిన వసతులు అధికంగా కల్పించే రాష్ట్రాలలో మన రాష్ట్రం మొదటి వరుసలో ఉందన్నారు. త్వరితగతిన కేసులు పరిష్కరించడానికి దేశంలో అన్నిరాష్ట్రాల్లో పోలీస్తే మన రాష్ట్రంలో క్రైమ్ శాతం చాలా తక్కువగా ఉంటుందని, ఆ కీర్తి కేవలం పోలీసుశాఖకే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసి పటిష్ట కార్యాచరణ ద్వారా కేసుల పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సురక్ష దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, పోలీసు వ్యవస్థ ప్రజలకు శాంతిభద్రత కల్పించడం కోసం కృషి చేస్తుందని, నకలీ విత్తనాలు అరికట్టడంలో, చెడు అలవాట్లకు యువత దూరంగా ఉంచేందుకు నిత్యం భద్రత చర్యలు తీసుకుంటుందని అన్నారు. డీసీపీ సీతారాం మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రత పరిరక్షణ కోసం పోలీసు వ్యవస్థ పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలు వినియోగంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజలకు దగ్గరగా సంబంధాలు కొనసాగించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకలజమున, అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్, ఏసీపీలు దేవేందర్‌రెడ్డి, రఘుచందర్, శ్రీనివాసరావు, ఆర్డీవో కృష్ణవేణి, ఆర్‌టీవో శ్రీనివాసరావు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు, పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



















